## తెలంగాణను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దుతాం

తెలంగాణ వచ్చిన పదేళ్లలో రాష్ట్రంలో క్రీడలను నిర్లక్ష్యం చేశారు. హైదరాబాద్ నగర యువత క్రీడల వైపు వెళ్లకుండా వ్యసనాలకు బానిసలు అవుతున్నారు. ఇది బాధ కలిగిస్తోంది. హైదరాబాద్ నగరాన్ని ప్రపంచంలోనే క్రీడలకు వేదికగా తీర్చిదిద్దాలని ప్రయత్నిస్తున్నాను. నిఖత్ జరీన్ మారుమూల ప్రాంతం నుంచి వచ్చి ఇండియాకు బాక్సింగ్‌లో తలమానికంగా మారారు. జరీన్‌ను డీఎస్పీ ఉద్యోగం ఇచ్చాం. తెలంగాణలో క్రీడల్లో రాణిస్తే ఎలాంటి ప్రయోజనం ఉంటుందనడానికి నిఖత్ జరీన్ నిదర్శనం. నిబంధనలు సడలించి మహ్మద్ సిరాజ్‌కు కూడా డీఎస్పీ ఉద్యోగం ఇచ్చాము. పీవీ సింధు, అజారుద్దీన్ లాంటి హైదరాబాదీలు దేశానికే పేరు ప్రఖ్యాతులు తెచ్చిపెట్టారు. ఫుట్ బాల్ కోచ్ రహీమ్ సార్ హైదరాబాద్ నగరానికి చెందిన వారు కావడం గర్వకారణం. హైదరాబాద్ నగరం క్రీడలకు వేదిక కావాలని అండర్-17 ఫుట్ బాల్ నేషనల్ టీంను తెలంగాణ దత్తత తీసుకుంటోంది. చిన్న దేశం దక్షిణ కొరియా ఒలంపిక్స్‌లో 36 పతకాలు సాధించింది. తెలంగాణలో క్రీడలను ప్రోత్సహించడం కోసం యంగ్ ఇండియా స్పోర్ట్స్ యూనివర్సిటీని ఏర్పాటు చేస్తున్నాం. యంగ్ ఇండియా కోచింగ్ సెంటర్లను కూడా ఏర్పాటు చేస్తాం. దక్షిణ కొరియా కోచ్‌లను ఇక్కడికి రప్పించి శిక్షణ ఇస్తాం. మతాలకు అతీతంగా అందరూ కలిసేది క్రీడా మైదానంలోనే. దేశ ప్రతిష్ఠను పెంచేది క్రీడా మైదానాలే. ఎల్బీ స్టేడియాన్ని అద్భుతమైన స్టేడియంగా తీర్చిదిద్దుతాం. యువత వ్యసనాల వైపు వెళ్లొద్దు. క్రీడల్లో రాణిస్తే దేశ ప్రతిష్టను పెంపొందించే అవకాశం ఉంటుంది. 2028 ఒలింపిక్స్‌లో దేశం తరపున తెలంగాణ క్రీడాకారులు గోల్డ్ మెడల్స్ తీసుకురావాలి. రాష్ట్ర క్రీడాకారులకు పూర్తి స్థాయిలో శిక్షణ ఇచ్చే బాధ్యత తెలంగాణ ప్రభుత్వానిది. ఒక లక్ష్యాన్ని పెట్టుకుని కష్టపడి పనిచేస్తే సాధించలేనిది లేదు. క్రీడాకారులకు ప్రభుత్వం నుంచి పూర్తి సహకారం అందుతుంది' అంటూ చెప్పుకొచ్చారు.

## సనాతన ధర్మం కోసం ఏదైనా వదులుకుంటా: పవన్ కల్యాణ్

ఓట్ల కోసమే మాట్లాడతామా? నా జీవితంలో ఇలా మాట్లాడే రోజు వస్తుందని ఊహించలేదు. నాకు అన్యాయం జరిగితే బయటకు రాలేదు. తిరుమలలో అపచారం జరుగుతోంది.. సరిదిద్దండి అని గతంలో చెప్పా. పట్టించు కోలేదు. అందుకే 11 సీట్లకే పరిమితమయ్యారు. ధర్మాన్ని మనం రక్షిస్తే ధర్మం మనల్ని రక్షిస్తుంది. కలియుగంలో ధర్మానికి ప్రతిరూపం వేంకటేశ్వరస్వామి. ఇతర మతాలను చూసి నేర్చుకోవాలి. సనాతన ధర్మానికి కొన్ని దశాబ్దాలుగా అవమానం జరుగుతూనే ఉంది. మనం గౌరవం ఇవ్వడంలేదు. సనాతన ధర్మాన్ని మట్టిలో కలిపేస్తామన్న వారితో గొడవ పెట్టుకోవడానికే వచ్చా. డిప్యూటీ సీఎంగా, జనసేన అధినేతగా ఇక్కడికి రాలేదు. హిందువుగా.. భారతీయుడిగా ఇక్కడికి వచ్చా. భిన్నత్వంలో ఏకత్వం చూపేది సనాతనధర్మం. తిరుమల లడ్డూ ప్రసాదంలో కల్తీ జరిగిందని ప్రాయశ్చిత్త దీక్ష చేపడితే అవహేళన చేశారు. తిరుమలకు వెళ్తే నా కుమార్తెతో డిక్లరేషన్ ఇప్పించా. నేను సనాతన ధర్మాన్ని పాటిస్తే అవహేళన చేసి మాట్లాడుతున్నారు. సనాతన ధర్మం కోసం ఏదైనా వదులుకుంటా" అని పవన్ కల్యాణ్ అన్నారు.

లౌకికవాదం పేరుతో హిందువుల నోరు నొక్కేస్తున్నారు..

"దేశంలో హిందూ దేవుళ్లకు వ్యతిరేకంగా చాలా దాడులు జరిగాయి. రాముడిని తిడితే నోరెత్తకూడదు.. మనది లౌకికవాద దేశం అంటారు. ఇతర మతాల్లో వాళ్ల దేవుడిని తిడితే వదిలేస్తారా? లౌకికవాదం పేరుతో హిందువుల నోరు నొక్కేస్తున్నారు. హిందువులకు అన్యాయం జరిగితే మాట్లాడే హక్కు లేదు? సనాతన ధర్మాన్ని సూడో సెక్యులరిస్టులు విమర్శిస్తున్నారు. సనాతన ధర్మం, హిందూ దేవుళ్లను విమర్శించే వారు ఎక్కువయ్యారు. ఇస్లాం దేశాల మాటలు సూడో సెక్యులరిస్టులకు వినపడవు. బంగ్లాదేశ్.. ఇస్లాం రాజ్యంగా ప్రకటించుకున్నా ఎవరూ మాట్లాడరు. సనాతన ధర్మాన్ని అంతం చేయాలని కొంతమంది అనుకుంటున్నారు" అని పవన్ అన్నారు.

## పిఠాపురంలో కత్తులు దూస్తున్న టీడీపీ, జనసేనలు నేతలు..

గతకొన్నేళ్లుగా జరుగుతోంది.. అయితే ఈ సారి కూటమి ప్రభుత్వం అధికారంలో ఉండటంతో.. నేతల మధ్య లోకల్ పొలిటికల్ వార్.. కోఆపరేటివ్ సొసైటీ ఎన్నికల మీద పడింది.. సొసైటీని తామే చేజిక్కించుకోవాలని రెండు పార్టీలకు చెందిన నేతలు పట్టుబడుతున్నారు.. ఈ ఎన్నికను టీడీపీ ఇన్చార్జిగా ఉన్న వర్మ, జనసేన ఇన్చార్జిగా ఉన్న శ్రీనివాస ప్రతిష్టాత్మకంగా తీసుకున్నారు.. ఈ నెల ఆరున ఎన్నిక జరుగుతుంది.. ఈ ఎన్నికల్లో టీడీపీ, జనసేన మిత్రపక్షాలు పోటీ పడుతున్నాయి.. పవన్ కళ్యాణ్ ప్రాతినిధ్యం వహిస్తున్న ఈ నియోజకవర్గంలో ఇలాంటి పోటీ జరగడంపై రాష్ట్ర వ్యాప్తంగా చర్చలకు దారి తీస్తోంది.. మొత్తం ఐదు డైరెక్టర్ ఖాళీలకు ఎలక్షన్స్ జరగబోతున్నాయి.. పోటీలో ఉన్న 12 మందిబరిలో ఉండగా.. జనసేన ఐదుగురికి. టీడీపీ మరో ఐదుగురికి సపోర్ట్ చేస్తోంది.. దీంతో గెలుపెవరిది అనేది ఆసక్తికరంగా మారింది..కూర్చునిమాట్లాడుకుంటే.. ఏకగ్రీవం అవతాయని.. అయితే నేతలు కావాలనే రచ్చ చేసుకుంటున్నారని లోకల్ గా చర్చ జరుగుతోంది..ఈ డైరెక్టర్ పోస్టులపై ఎవ్వరూ తగ్గకపోవడంతో.. నేరుగా గ్రౌండ్ లోనే చూసుకుందామన్న దోరణిలో నేతలు బలప్రదర్శనకు దిగారు.. దీంతో ఎన్నడూ లేని హడావుడి ఈసారి కనిపిస్తోంది.. నియోజకవర్గంలో ఇంత జరుగుతుంటే.. పవన్ కళ్యాణ్ కు తెలియకుండా ఉందా..లేక తెలిసినా.. లైట్ తీసుకుంటున్నారా..అనేది ఇప్పుడు రాజకీయవర్గాల్లో హాట్ టాపిక్ గా మారింది.. దీనిపై ఇద్దరు అధినేతలు ఎలా స్పందిస్తారో చూడాలి..

## ఏపీలో అధికార దుర్వినియోగం..
## కూటమి ప్రభుత్వంపై వైఎస్ జగన్ విసుర్లు

వైఎస్సార్సీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ మోహన్ రెడ్డి విమర్శించారు. పశ్చిమ గోదావరి జిల్లాకు చెందిన జెడ్పీటీసీలు, నాయకులతో జగన్ సమావేశం అయ్యారు. ఈ సమావేశంలో పలు కీలక అంశాలపై చర్చించారు. రాజకీయాల్లో వ్యక్తిత్వం చాలా ముఖ్యమని చెప్పారు. ప్రజలకు కష్టం వచ్చినప్పుడు అండగా నిలబడాలని అన్నారు. అప్పుడే ప్రజల ఆశీస్సులు ఉంటాయని వైఎస్ జగన్ చెప్పారు. రాజకీయాల్లో విశ్వాసనీయత చాలా ముఖ్యమని అన్నారు. వైఎస్సార్‌సీపీ ఐదేళ్లలో ప్రజలకు ఇచ్చిన ప్రతిహామీను నెరవేర్చిందని తెలిపారు. సాకులు వెతకకుండా మేనిఫెస్టోను అమలు చేశామని అన్నారు. ఎప్పుడూ చూడని కోవిడ్ లాంటి సంక్షోభాన్ని రెండేళ్లపాటు ఎదుర్కొన్నామని అన్నారు. రాష్ట్రానికి రావాల్సిన ఆదాయాలు తగ్గాయని, ఖర్చులు పెరిగాయని వైఎస్ జగన్ చెప్పారు. ఇలాంటి పరిస్థితులు ఏపీలో వచ్చినా ఎక్కడా వెనకడుగు వేయలేదని వైఎస్ జగన్ అన్నారు. ఈ కారణాలు చెప్పి, మేనిఫెస్టో అమలును వాయిదా వేయొచ్చని చాలామంది సలహా ఇచ్చారని అన్నారు ఇచ్చిన మాట ప్రకారం అన్ని హామీలు తమ ప్రభుత్వం నెరవేర్చిందని చెప్పారు. ఇలా చేయడం వల్ల 30 ఏళ్లపాటు తన బాటను నిర్దేశించేలా చేసిందని తెలిపారు. అందుకనే మాట తప్పకుండా హామీలు నెరవేర్చానని స్పష్టం చేశారు. తాను సమస్యలు, సాకులు చెప్పి తప్పించుకోలేదని అన్నారు. రాష్ట్ర చరిత్రలో ఎప్పుడూ లేనివిధంగా బడ్జెట్‌కు ముందే సంక్షేమ క్యాలెండర్ విడుదల చేశామని తెలిపారు. అలాంటి పాలనను రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం అమలు చేసిందని చెప్పారు. ఏపీ చరిత్రలో, దేశచరిత్రలో లేని విధంగా బడ్జెట్‌ను కూటమి ప్రభుత్వం ప్రవేశపెట్టలేదని అన్నారు. ఈ ప్రభుత్వం ఇంకా ఓటాన్ అక్కౌంట్‌తో నడుస్తోందని జగన్ విమర్శించారు.

## కుల వివక్షపై సుప్రీం కోర్టు చారిత్రక తీర్పు

ధర్మాసనం స్పష్టం చేసింది. జైళ్లలో కుల ఆధారిత వివక్ష, విభజన ఉందని ఆరోపిస్తూ దాఖలైన పిటిషన్‌పై గురువారం విచారించిన కోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఇలాంటి చర్యలు అంటరానితనం కిందకే వస్తాయని పేర్కొంది. కులం ఆధారంగా ఖైదీలను వేరుగా ఉంచడం మార్పు తీసుకురాదని, వారి ఆత్మగౌరవానికి భంగం కలిగించడం వలసవాద వ్యవస్థకు చిహ్నమని వెల్లడించింది.

ఆర్టికల్ 15 ఉల్లంఘనే..

"కొన్ని రాష్ట్రాల్లో కులం ఆధారంగా ఖైదీలకు పనులను అప్పగిస్తున్నారు. జైలులో గదుల కేటాయింపునకు సంబంధించిన నిబంధనలు సరికావు. షెడ్యూల్డ్ కులాల ఖైదీలకే క్లీనింగ్ పనులు అప్పగించడం విస్మయం కలిగిస్తోంది. కింది కులాల ఖైదీలకు మాత్రమే శుభ్రపరిచే పని, అగ్రవర్ణ ఖైదీలకు వంట పనులు ఇవ్వడం ఆర్టికల్ 15ను ఉల్లంఘించడమే. అభ్యంతరకరంగా ఉన్న నిబంధనలను అన్ని రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాలు మూడు నెలల్లో మార్చాలి. ఈ నిర్ణయం అమలుకు సంబంధించిన నివేదికను కూడా కోర్టులో సమర్పించాలి" అని సుప్రీం ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ మేరకు సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ డీవై చంద్రచూడ్ సారథ్యంలోని ధర్మాసనం ఉత్తర్వులు జారీ చేసింది. ఖైదీలపై వివక్షకు కులం కారణం కారాదని, అలాంటి వాటిని అనుమతించేది లేదని తెలిపింది. పని విషయంలో అందరికీ సమాన హక్కు కల్పించాలని వివరించింది. ప్రమాదకరంగా ఉన్న మురుగునీటి ట్యాంకులను శుభ్రం చేసే పనులకు ఖైదీలను అనుమతించకూడదని సూచించింది. ఒక కులం వారినే స్వీపర్లుగా ఎంపిక చేయటం సమానత్వ హక్కుకు వ్యతిరేకమని వివరించింది.

## తెలంగాణ ఏర్పడ్డాక క్రీడలను నిర్లక్ష్యం చేశారు

క్రీడలకు బీఆర్ఎస్ సర్కారు చేసిందేమీలేదన్నారు. రాష్ట్రంలోని స్టేడియాల దుస్థితి, క్రీడాకారులు పడుతున్న ఇబ్బందులను చూసి ఆవేదనకు గురయ్యానని చెప్పారు. తమ ప్రభుత్వం హైదరాబాద్‌ను స్పోర్ట్స్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు కృషిచేస్తోందని పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గచ్చిబౌలి స్టేడియం ఆధునికీకరణకు రూ.20 కోట్లు కేటాయించడంతో పాటు ఇంటర్ కాంటినెంటల్ కప్‌ను నిర్వహించామని చెప్పారు. గురువారం ఎల్బీ స్టేడియంలో 'సీఎం కప్' జ్యోతి ప్రజ్వలన కార్యక్రమంలో రేవంత్ పాల్గొన్నారు. పాలపిట్ట రూపంతో తయారు చేసిన మస్కట్ 'నీలమణి'ని, సీఎంకప్ లోగోను ఆవిష్కరించారు. బాక్సింగ్ వరల్డ్ చాంపియన్, ఒలింపియన్ నిఖత్ జరీన్‌కు డీఎస్పీ బ్యాడ్జ్‌ను అందించారు. యువ ఆర్చర్ చికితరావుతో సహా సుమారు 50 మంది క్రీడాకారులకు 1.02 కోట్ల విలువైన చెక్కులను అందించారు. నిరుడు నిర్వహించిన సీఎంకప్‌లో విజేతలుగా నిలిచిన క్రీడాకారులకు రూ.52 లక్షల విలువ గల చెక్కులను పంపిణీ చేశారు. బీసీ రాయ్ సాకర్ ట్రోఫీ నెగ్గిన తెలంగాణ జట్టుకు రూ.2 లక్షల చెక్కు ప్రదానం చేయడంతో పాటు రాష్ట్ర ఫుట్‌బాల్ జట్టును దత్తత తీసుకుంటున్నట్టు ప్రకటించారు.రానున్న రోజుల్లో యంగ్ ఇండియా స్పోర్ట్స్ వర్సిటీతో పాటు అకాడమీని ప్రారంభించి క్రీడాకారులకు శిక్షణ ఇస్తామని తెలిపారు. టార్గెట్ 2028 ఒలింపిక్స్‌గా క్రీడాకారులు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు.తెలంగాణ క్రీడాకారులను అన్ని విధాలా ప్రోత్సహించేందుకు ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు.

## శ్రీవారికి పట్టువస్త్రాల సమర్పణ

తిరుపతి/అమరావతి, : ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం తిరుమలను సందర్శించనున్నారు. బ్రహ్మోత్సవాలను పురస్కరించుకుని రాష్ట్ర ప్రభుత్వం తరపున శ్రీవేంకటేశ్వర స్వామికి సతీసమేతంగా పట్టు వస్త్రాలు సమర్పించనున్నారు. సాయంత్రం 4.20 గంటలకు గన్నవరం నుంచి విమానంలో బయల్దేరి 5.10 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకుంటారు. అక్కడి నుంచి రోడ్డు మార్గాన బయల్దేరి సాయంత్రం 6.30 గంటలకు తిరుమల చేరుకుంటారు. తొలుత బేడి ఆంజనేయస్వామిని దర్శించుకుంటారు. అనంతరం పట్టువస్త్రాలు తీసుకుని శ్రీవారి ఆలయానికి వెళ్తారు. స్వామికి పట్టువస్త్రాలు సమర్పించి దర్శనం చేసుకుని

# అధికారంలోకి వైసీపీ.. జగన్ సరికొత్త జోస్యం..

మొదటి పేజి తరువాయి

రానున్న రోజుల్లో వివిధ జిల్లాలకు చెందిన పార్టీ ముఖ్య నాయకులతో వరుస సమావేశాలు నిర్వహించే అవకాశం లేకపోలేదు. పార్టీ శ్రేణులతో సమావేశం సందర్భంగా కేడర్‌లో ఉత్సాహం నింపేందుకు కూటమి ప్రభుత్వంపై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నారు. ముఖ్యంగా తెలుగుదేశం పార్టీని జగన్ లక్ష్యంగా చేసుకుంటున్నారు. అధికారంలోకి వచ్చి ఆరు నెలలు కాకముందే.. ప్రభుత్వం ప్రజలను మెప్పించడంతో విఫలమైందని ఆరోపిస్తున్నారు. ఓవైపు జగన్ తీరు నచ్చక పార్టీలో సీనియర్లు జగన్‌కు గుడ్‌బై చెబుతూ.. టీడీపీ, జనసేన పార్టీలో చేరుతున్నారు. వైసీపీలో ఉంటే తమకు రాజకీయ భవిష్యత్తు ఉండదనే ఆలోచనలతోనే కొందరు నేతలు పార్టీ వీడుతున్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల ఎన్నికలకు ముందు వైసీపీ నుంచి ఇతర పార్టీల్లోకి భారీగా చేరికలు ఉంటాయనే ప్రచారం జరుగుతోంది. ఈక్రమంలో పార్టీ కేడర్‌ను కాపాడుకునేందుకు జగన్ తీవ్రంగా శ్రమిస్తున్నట్లు తెలుస్తోంది. కార్యకర్తల్లో ఉత్సాహం నింపేందుకు ఒకడుగు ముందుకేసి ఆంధ్రప్రదేశ్‌లో మళ్లీ అధికారంలోకి వచ్చేది మన ప్రభుత్వమే అంటూ జోస్యం చెప్పడం ప్రారంభించారు. ముందు పార్టీని వీడుతున్న కేడర్‌ను కాపాడుకోకుండా.. నాలుగున్నరేళ్ల తర్వాత వచ్చే ఎన్నికల్లో గెలిచి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తామంటూ జగన్ చెప్పడం దేనికి సంకేతమనే చర్చ జరుగుతోంది.

**జోస్యం చెబుతున్నారా..**

మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే అంటూ జగన్ చేసిన వ్యాఖ్యలపై భిన్నభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. జగన్ బెంగళూరు వెళ్లి జోస్యం నేర్చుకున్నారా అనే కామెంట్స్ వినిపిస్తున్నాయి. ఆంధ్రప్రదేశ్‌లో ఎన్నికలు జరిగి ఆరు నెలలు పూర్తి కాలేదు. ఆ ఎన్నికల్లో ఘన విజయం సాధిస్తామని చెప్పిన జగన్ ఘోర పరాజయాన్ని చవిచూశారు. సింహం సింగిల్‌గా వస్తుందంటూ పెద్ద పెద్ద డైలాగ్స్ పలికారు. అయినప్పటికీ ప్రజలు వైసీపీని విశ్వసించలేదు. రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పడి ఆరు నెలలు పూర్తి కాలేదు. 2019-2034 మధ్య లక్షల




కోట్ల రూపాయిలు అప్పులు చేసిన వైసీపీ ప్రభుత్వం.. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిని చిన్నాభిన్నం చేసిందనే విమర్శలు వినిపించాయి. కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత అప్పుల ఊబిలో కూరుకుపోయిన రాష్ట్రాన్ని గాడిలో పెట్టేందుకు ప్రయత్నిస్తోంది. ఈ క్రమంలో ఉచిత పథకాల అమలుపై ఆచితూచి వ్యవహరిస్తోంది. ఆర్థిక వ్యవస్థను చక్కదిద్దిన తర్వాత.. ఆదాయ వనరులను పెంచి పథకాలను అమలుచేసే యోచనలో కూటమి ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. ప్రభుత్వానికి తగినంత సమయం ఇవ్వకుండా హామీల అమలులో ప్రభుత్వం విఫలమైంది.. రానున్నది వైసీపీ ప్రభుత్వమంటూ జగన్ వ్యాఖ్యానించడం జోస్యం చెప్పినట్లే ఉందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. తగినంత సమయం ఇవ్వకుండా ప్రభుత్వంపై అసత్య ఆరోపణలు చేయడం మాని.. పార్టీ బలోపేతంపై దృష్టిపెడితే రానున్న రోజుల్లో ఆ పార్టీకి రాజకీయ భవిష్యత్తు ఉంటుందని కొందరు రాజకీయ పండితులు సూచిస్తున్నారు. జగన్ ఇప్పటికైనా తన తీరును మార్చుకుంటారా లేదా అనేది రానున్న రోజుల్లో తేలనుంది.

# కల్తీ జగన్.. ఫేక్ ప్రచారాలు ఆపు..

మొదటి పేజి తరువాయి

టీ శాఖ మంత్రి నారా లోకేశ్ స్పందించారు. కల్తీ జగన్.. ఈ ఫేక్ ప్రచారాలు ఎందుకంటూ ఎక్స్‌లో పోస్టు చేశారు. వరద సాయం ఎంత ఇచ్చాం.. సహాయక చర్యలకు ఎంత ఖర్చయింది. ఆహారం కోసం ఎంత ఖర్చు పెట్టామనే లెక్కలు ఓపెన్‌గానే ఉన్నాయని.. వీటిపై అసత్య ప్రచారం ఎందుకని ప్రశ్నించారు. అయినా నీ దొంగ బుద్ధ వదలవు.. అగ్గిపెట్టెలకు రూ.23 కోట్లంటూ నీ నీలి కూలీలతో తప్పుడు ప్రచారం చేయిస్తున్నావంటూ లోకేశ్ తన పోస్టులో పేర్కొన్నారు. వరదసాయంపై సోషల్ మీడియాలో ఓ తప్పుడు పోస్టు వైరల్ అవుతోంది. ఈ పోస్టును వైసీపీకి చెందిన సోషల్ మీడియా ట్రోల్ చేస్తుందన్న ప్రచారం నేపథ్యంలో మంత్రి లోకేశ్ వరద సాయం లెక్కలపై స్పష్టత ఇచ్చారు. సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారాన్ని నమ్మవద్దని, లెక్కలన్నీ ఓపెన్‌గాను ఉన్నాయని చెప్పారు.

తప్పుడు పోస్టుతో గందరగోళం

వరద సాయం లెక్కలపై ఓ పోస్టు సోషల్ మీడియాలో వైరల్



అవుతోంది. ఈ పోస్టు వాస్తవాలకు భిన్నంగా ఉందని, కేవలం ప్రభుత్వంపై ప్రజల్లో తప్పుడు అభిప్రాయం కలిగించేందుకు వైసీపీ తప్పుడు ప్రచారం చేస్తోందని టీడీపీ ఆరోపిస్తోంది. కూటమి ప్రభుత్వంపై అపోహలు సృష్టించేందుకే వైసీపీ సోషల్ మీడియా తప్పుడు పోస్టులను సృష్టిస్తోందని కూటమి పార్టీ నేతలు చెబుతున్నారు.

**పోస్టులో ఏముంది..**

సోషల్ మీడియాలో ట్రోల్ అవుతున్న పోస్టులో రూ.23 కోట్లకు అగ్గిపెట్టాలా.. గుడ్డి విజనరీ అనడంలో తప్పులేదేమో అంటూ పోస్టులో పేర్కొన్నారు. కొవ్వొత్తులకు, అగ్గిపెట్టెలకు రూ.23 కోట్లా.. ప్రభుత్వ లెకకల ప్రకారం 6 లక్షల మంది బాధితులు అంటూ పోస్టు వైరల్ అవుతోంది. ఒక్కో ఇంటికి ఐదు కొవ్వొత్తులు ఒక్కో కొవ్వొత్తి రూ.25, ఒక్కో ఇంటికి రెండు అగ్గిపెట్టెలు రూ.10 అయినా 2కోట్లకు మించి అవ్వదంటూ పోస్టు పెట్టారు. సంక్షోభంలో ఏ అవకాశం వచ్చినా దోపిడీ చేసుకోవడానికి ఆగే ప్రసక్తి లేదంటూ కూటమి ప్రభుత్వాన్ని విమర్శిస్తూ ఎక్స్‌లో పోస్టు వైరల్ అవుతోంది. దీనిపై స్పందించిన ఐటీ శాఖ మంత్రి నారా లోకేశ్.. ఆ ప్రచారంలో వాస్తవం లేదని.. అది తప్పుడు పోస్టు అని క్లారిటీ ఇచ్చారు.

# కొత్త పాలసీలతో అన్ని రంగాలనూ గాడినపెట్టాలి: సీఎం

మొదటి పేజి తరువాయి

అన్ని రంగాలూ తిరోగమనంలోకి వెళ్లాయని.. దీంతో ఆర్థిక వ్యవస్థ కుదేలైందని తెలిపారు. ఇప్పుడు ప్రతి శాఖలో కొత్త పాలసీలు తీసుకొస్తున్నామని.. వీటిని సమర్థంగా అమలు చేసి ఆర్థిక పురోగతి సాధించాలని స్పష్టం చేశారు. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడంతో పాటు వారిపై అదనపు భారం లేకుండా ప్రభుత్వ ఆదాయం పెంచే విధానాలను అమలు చేయాలని పేర్కొన్నారు. 'వ్యవసాయం రంగంలో సమగ్ర యాంత్రీకరణ ద్వారా సాగు ఖర్చులు తగ్గించవచ్చు. ప్రభుత్వం అంటే పథకాలు ఇవ్వడం మాత్రమే కాదు. ఆయా రంగాలను బలోపేతం చేసి ప్రజల ఆదాయాలను పెంచడం ముఖ్యం. 2014 తర్వాత రాష్ట్ర విభజన కష్టాలు ఉన్నా.. నాడు తీసుకున్న నిర్ణయాలతో రాష్ట్రం 13.7 శాతం వృద్ధి రేటు సాధించింది. అయితే తర్వాత అధికారంలోకి వచ్చిన జగన్ రివర్స్ నిర్ణయాలతో వృద్ధి రేటు 10.59 శాతానికి తగ్గింది. 2019లో తెలంగాణతో మన జీఎస్‌డీపీ వ్యత్యాసం కేవలం 0.20 శాతం ఉండేది. అది 2024కి 1.5 శాతానికి పెరిగింది. 2014-15 మధ్య మన రాష్ట్ర ప్రజల తలసరి ఆదాయం



రూ.93,903 ఉండగా.. నాటి తెలుగుదేశం ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాలతో 2019 నాటికి రూ.1,54,031కి పెరిగింది. తెలుగుదేశం హయాంలో తలసరి ఆదాయం వృద్ధి 13.21 శాతం ఉండగా.. గత ప్రభుత్వంలో అది 9.06 శాతమే. తలసరి ఆదాయంలో వృద్ధి పడిపోయి.. ప్రజల జీవన ప్రమాణాలు దెబ్బతిన్నాయి. నాడు తెలంగాణకు, మనకు మధ్య తలసరి ఆదాయంలో వ్యత్యాసం కేవలం 0.16 శాతం ఉంటే.. గత ప్రభుత్వంలో అది 1.84 శాతానికి పెరిగింది. దక్షిణాది రాష్ట్రాల్లో తలసరి ఆదాయంలో ఆంధ్ర 5వ స్థానంలో ఉంది. వీటిని దృష్టిలో పెట్టుకుని ప్రభుత్వ శాఖలు విజన్ సిద్ధం చేసుకుని నిర్దిష్ట లక్ష్యాలతో పనిచేయాలి' అని నిర్దేశించారు. కొన్ని శాఖలు బాగా వెనుకబడి ఉన్నాయని.. అవి క్రియాశీలం కావాలన్నారు. ఆయా రంగాల్లో లక్ష్యాలపై ప్రణాళికలతో రావాలని అధికారులను ఆదేశించారు. జనవరిలో పీ-4 (పబ్లిక్, ప్రైవేటు, పీపుల్, పార్ట్‌నర్‌షిప్) విధానాన్ని ఆచరణలోకి తెస్తున్నామని, దీని ద్వారా సమాజంలో ఆర్థికంగా ఉన్నత స్థానంలో ఉన్నవారు.. ఆర్థికంగా అట్టడుగున ఉన్న 10 శాతం మందిని పైకి తెచ్చేందుకు సహాయం చేయాలని కోరారు. ప్రభుత్వం ఇచ్చే పథకాలతో పాటు.. సంపన్నులు, సంస్థలు కార్పొరేట్ సామాజిక బాధ్యత (సీఎస్ఆర్) ద్వారా పేదల జీవన ప్రమాణాలు పెంచడానికి, వారికి అవకాశాలు కల్పించడానికి సలహాదారుగా దోహదపడాలని సీఎం విజ్ఞప్తి చేశారు.

# దైవానికి అపచారం జరిగితే ఊరుకుంటామా?

మొదటి పేజి తరువాయి

తిరుపతి,: సనాతన ధర్మాన్ని దెబ్బతీయాలని చూసేవారు ఎవరైనా సరే తుడిచిపెట్టుకుపోతారని ఉప ముఖ్యమంత్రి, జనసేన పార్టీ అధినేత పవన్ కల్యాణ్ హెచ్చరించారు. దీనిపై బలమైన చట్టం రావాల్సి ఉందన్నారు. గురువారం రాత్రి తిరుపతిలోని జ్యోతిరావు పూలే కూడలిలో జరిగిన వారాహి డిక్లరేషన్ సభలో ఆయన ప్రసంగించారు. అత్యధిక అసెంబ్లీ, పార్లమెంటు స్థానాలు గెలిచి కేంద్ర ప్రభుత్వానికి వెన్నుదన్నుగా నిలిచిన తమ కూటమి ప్రభుత్వానికి రాజకీయాలు చేయాల్సిన అవసరం లేదని, ఇప్పుడేమీ ఎన్నికలు కూడా లేవని తెలిపారు. "అధికారంలోకి వచ్చి కేవలం వంద రోజులే అయింది. ఎన్నికల్లో అభివృద్ధి, సంక్షేమాలపై ఇచ్చిన హామీలను ఎలా నిలబెట్టుకోవాలా అన్నదాని గురించే ఇపుడు మేం ఆలోచిస్తున్నాం. దెబ్బతిన్న ఆర్థిక పరిస్థితిని ఎలా నిలబెట్టాలన్నదాని గురించే ఆలోచన తప్ప రోడ్డుపైకి రావాలని ఏనాడూ అనుకోలేదు. దశాబ్దంపైగా నాపై వ్యక్తిగత విమర్శలు చేసినా, అవమానాలు చేసినా నేను పల్లెత్తు మాట మాట్లాడలేదు. కక్ష సాధింపులు



ఉండవని గెలిచిన వెంటనే చెప్పాం. అయితే కలియుగ దైవానికి అపచారం జరిగితే ఎందుకు ఊరుకుంటాం" అని పవన్ కల్యాణ్ ప్రశ్నించారు. అన్నీ రాజకీయాలేనా...అన్నీ ఓట్ల కోసమేనా అని ప్రశ్నించారు. వారాహి సభలో పవన్ ఇంకా ఏమన్నారంటే..

గొడవ పెట్టుకోవడానికే వచ్చా

"ఇస్లాం సమాజాన్ని చూసి నేర్చుకోవాలి. అల్లా అంటే వారు ఆగిపోతారు. అదే గోవిందా అంటే మనం ఆగిపోం. మనం హైందవ ధర్మానికి గౌరవం ఇవ్వడం లేదు. నేను జేజేలు కొట్టించుకోవడానికి రాలేదు. ఎవరైతే సనాతన ధర్మాన్ని మట్టిలో కలిపేస్తామని అన్నారో వారితో గొడవ పెట్టుకోవడానికే వచ్చాను. ఉప ముఖ్యమంత్రిగానో లేక జనసేన పార్టీ అధ్యక్షుడిగానో కాదు... సగటు దేశ పౌరుడుగా జాతి మొత్తాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్నాను. సగటు భారతీయుడిగా హైందవ ధర్మాన్ని, సనాతన ధర్మాన్ని ఆరాధిస్తాను. అదే సమయంలో ఇస్లాం, క్రైస్తవం, బౌద్ధం, సిక్కు తదితర అన్యమతాలను గుండెల నిండా గౌరవిస్తాను. వసుధైక కుటుంబంగా అన్ని ప్రాణులు, జాతులు, ప్రాంతాలు సుఖంగా ఉండాలని కోరుకునే సనాతనధర్మానికి నిలువెత్తు ప్రతిరూపం శ్రీరాముడు. అనేక పేర్లతో పిలుచుకునే ఏడుకొండల వాడి ప్రసాదంలో అపచారం జరిగింది. దానికి నేను ప్రాయశ్చిత్త దీక్ష చేపడితే రాజకీయం, అపహాస్యం, అవహేళన చేస్తున్నారు. సనాతన ధర్మాన్ని పాటించడం పాపంగా మాట్లాడుతున్నారు"

# హర్యానా అసెంబ్లీ ఎన్నికల ప్రచారం ముగిసింది.

మొదటి పేజి తరువాయి

అవినీతి, బంధుప్రీతి కులతత్వం, మతతత్వానికి కాంగ్రెస్ పార్టీ అండగా నిలుస్తుందని ధ్వజమెత్తారు. గత కొన్ని రోజులుగా తాను హర్యానా అంతటా పర్యటించానని, ప్రజలు ఉత్సాహంగా బీజేపీని ముచ్చటగా మూడోసారి గెలిపించేందుకు సిద్ధంగా ఉన్నారని తెలిపారు. అదే విధంగా కాంగ్రెస్ విభజన రాజకీయాలను అంగీకరించే పరిస్థితులు లేవని విమర్శించారు. 201 నుంచి రాష్ట్రంలో బీజేపీ అధికారంలో ఉందన్న మోదీ.. ఈ పదేళ్లలో హర్యానా ప్రజల జీవితాలను మెరుగుపరిచేందుకు ప్రభుత్వం కృషిచేసిందని తెలిపారు. అన్ని వర్గాల సంక్షేమంపై దృష్టి సారించిందని పేర్కొన్నారు ఇక హిమాచల్ ప్రదేశ్, కర్ణాటక రాష్ట్రాల్లో కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యాలను మోదీ ఎత్తిచూపుతూ.. 'హర్యానా ప్రజలకు కాంగ్రెస్ అంటే అవినీతి, కులతత్వం, మతతత్వం, బంధుప్రీతికి హామీ అని తెలుసు. తండ్రీకొడుకుల రాజకీయాల ప్రాథమిక లక్ష్యం స్వార్థం మాత్రమే. నేడు హిమాచల్ నుంచి కర్ణాటక వరకు కాంగ్రెస్ ప్రభుత్వాల వైఫల్యాన్ని ప్రజలు చూస్తున్నారు. కాంగ్రెస్ విధానాలు ప్రజలను నాశనం చేస్తున్నాయి. అందుకే హర్యానా ప్రజలు ఆ పార్టీని అస్సలు కోరుకోవడం లేదు. ప్రతిపక్ష హోదాలో ఉన్న సమయంలోనే కాంగ్రెస్‌లో అంతర్గత పోరు రచ్చకెక్కింది. ఆ పార్టీ రాష్ట్రంలో ఎప్పటికీ సుస్థిర ప్రభుత్వాన్ని ఏర్పరచలేదు. ప్రపంచం మొత్తం ఎంతో ఆశతో, అంచనాలతో భారత్ వైపే దిస్తోంది. అలాంటి పరిస్థితుల్లో హర్యానా ప్రజలు దేశాన్ని బలోపేతం చేసే ప్రభుత్వాన్ని(బీజేపీ ఎన్నుకోవడం ఎంతో ముఖ్యం. కాంగ్రెస్ భారతదేశాన్ని ఎప్పటికీ



బలోపేతం చేయలేదు. హర్యానా ప్రజలు మరోసారి తమ ఆశీర్వాదాలను బీజేపీకి అందించాలని కోరుతున్నాను' అని పేర్కొన్నారు. హర్యానా అసెంబ్లీ ఎన్నికల ప్రచారానికి నేటితో బ్రేక్‌లు పడింది. అటు అధికార బబీజేపీతో సహా కాంగ్రెస్, ఆప్, ఇతర స్థానిక పార్టీలు హోరాహోరీగా సభలు, సమావేశాలు నిర్వహించి విమర్శలు, ప్రతి విమర్శలతో విరుచుకుపడ్డాయి. మరో రెండు రోజుల్లో అంటే అక్టోబర్ 5న హర్యానా అసెంబ్లీకి ఒకే విడతలో ఎన్నికలు జరగనున్నాయి. అక్టోబర్ 8న ఫలితాలు వెలువడనున్నాయి.

# వరద బాధితులకు నిత్యావసర కిట్స్ పంపిణీ.

## కిట్స్ పంపిణీ చేసిన ఎమ్మెల్యే కృష్ణప్రసాదు



ఎన్టీఆర్ జిల్లా, మైలవరం,(అక్టోబర్ 03 జనం రిపోర్టర్) :మైలవరం నియోజకవర్గంలోని వరద బాధితులకు సహాయక చర్యలు కొనసాగుతూనే ఉన్నాయి. తాజాగా జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్ కాలనీలో వరద బాధిత కుటుంబాలకు మైలవరం ఎమ్మెల్యే వసంత వెంకట కృష్ణప్రసాదు నిత్యవసర వస్తువుల కిట్లను గురువారం పంపిణీ చేశారు. ఎస్.బి.ఐ కార్డ్ అండ్ పేమెంట్ సర్వీసెస్ లిమిటెడ్, రౌండ్ టేబుల్ ఇండియా ట్రస్ట్ వారి సంయుక్త సౌజన్యంతో బాధిత కుటుంబాలకు చేయూతనిచ్చారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వసంత కృష్ణప్రసాదు మాట్లాడుతూ గతంలో ఎన్నడూ కనీవినీ ఎరుగని రీతిలో వరద ఉధృతిని చవిచూశామన్నారు. కృష్ణమ్మకు ఎగువన వరదలు, తీవ్ర వర్షపాతం, నియోజకవర్గంలో 50 పైగా చెరువుల కట్టలు ఒక్కసారిగా తెగటం, కవులూరు వద్ద బీడీసీ కరకట్ట తెగి భారీ గండ్లు పడటంతో వరద నీరు జనావాసాల్లో ముంచెత్తిందన్నారు. సీఎం చంద్రబాబునాయుడు స్వయంగా జె.ఎన్.ఎన్.యు.ఆర్.ఎమ్ కాలనీలో వరద నీటిలో నడిచి బాధితులకు అండగా నిలబడ్డారన్నారు. వైఎస్సార్ కాలనీ అంటే తన కుటుంబంలా సీఎం చంద్రబాబు భావించారన్నారు. ఏపీలోని వివిధ ప్రాంతాల నుంచి ఆహార పదార్థాలు రప్పించి వాటిని సకాలంలో బాధితులకు అందజేశారన్నారు. దేశ చరిత్రలోనే లేని విధంగా ఒక్క విజయవాడలోనే సీఎం రూ.600 కోట్ల విపత్తు సాయాన్ని విడుదల చేశారన్నారు. పంట నష్ట పరిహారం కూడా విడుదల చేసి రైతులను ఆదుకున్నారన్నారు. ప్రకృతి ప్రకోపం వల్ల ఇంతటి విధ్వంసం జరిగిందని, మహాకూటమి ప్రభుత్వం తీసుకున్న చర్యలతో త్వరగా ఉపశమనం కలిగిందన్నారు. ఇప్పటికే ప్రకృతి విపత్తు సాయాన్ని నేరుగా బాధితుల ఖాతాల్లో జమ చేసినట్లు పేర్కొన్నారు. ఇంకా రావలసిన వారికి త్వరలోనే సాయం అందుతుందన్నారు. టీడీపీ నాయకులు బొమ్మసాని సుబ్బారావు కూడా ఓ పక్కన జ్వరంతో బాధపడుతున్నప్పటికీ బాధితులకు సేవలు అందించారన్నారు. ఎన్డీఏ మహాకూటమి నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

# మూడో రోజుకు చేరుకున్న ఆర్టీసీ కార్మికుల ఆందోళన



ఏలేశ్వరం, (అక్టోబర్ 03 జనం రిపోర్టర్) : గత రెండు రోజులుగా ఏలేశ్వరం ఆర్టీసీ డిపో కార్మికులు అక్రమ సస్పెన్షలను రద్దు చేయాలని కోరుతూ చేస్తున్న ఆందోళన కార్యక్రమం నాటికి మూడో రోజు చేరుకుంది. ఈ సందర్భంగా డిపోలో ఉన్న అన్ని యూనియన్లు జేఏసీగా ఏర్పడ్డాయి. ఈ సందర్భంగా డిపో కార్యదర్శి యువిఎం కుమార్ మాట్లాడుతూ నల్ల శ్రీను (ఎస్ఎస్ రావు) సస్పెన్షన్ చాలా అక్రమ చర్యగా అభివర్ణించి ఎటువంటి హెడ్ ఆఫీస్ జాబ్ సెక్యూరిటీ గైడ్లెన్స్ పాటించకుండా గతంలో ఉత్తమ కండక్టర్ అయినా ఎటువంటి సస్పెండ్ చేయడం చట్ట విరుద్ధమని, కార్మిక వ్యతిరేక చర్య అని ఆయన ఎద్దేవా చేశారు. ఎన్ఎంయు కార్యదర్శి కె. త్రిమూర్తులు మాట్లాడుతూ ఈ సమస్య పరిష్కరించి కండక్టర్ నల్ల శ్రీనుని విధుల్లోకి తీసుకునే వరకు ఈ పోరాటం కొనసాగుతుందని చాలీచాలని సిబ్బందితో ఆరా కొర కండిషన్ లేని బస్సులతో ప్రభుత్వానికి యజమాన్యానికి చెడ్డ పేరు రాకూడదనే ఉద్దేశంతో మా ఉద్యోగులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొని విధులు నిర్వహిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. యునైటెడ్ వర్కర్స్ యూనియన్ ప్రెసిడెంట్ కె మాణిక్యం మాట్లాడుతూ ఏ డిపోలో అమలులో లేని సొంత సర్క్యులర్ ని ఏలేశ్వరం డిపో లో అమలు చేసి కార్మికుల మనోభావాలు దెబ్బతీసే విధంగా డిపో మేనేజర్ ప్రవర్తిస్తున్నారని ఆరోపించారు. శుక్రవారం నుండి నిరవధిక రిలే నిరాహారదీక్షలుతో ఉధృత రూపం దాలుస్తున్నట్లు వారి హెచ్చరించారు. ఈ ఆందోళన కార్యక్రమంలో నాని బాబు, ఎన్.పి.రావు, బిఆర్ఎల్ రావు, కె ఎస్ నారాయణ, రాజేష్, గ్యారేజీ చలం,అప్పలరాజు తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ భగత్ నగర్ లో ఘనంగా ఎంగిలిపూల బతుకమ్మ వేడుకలు



కరీంనగర్,(అక్టోబర్ 03 జనం రిపోర్టర్) :కరీంనగర్ జిల్లా కేంద్రంలోని భగత్ నగర్ 33 వ డివిజన్ పోలీస్ క్వాటర్ వాటర్ ట్యాంక్ ఆవరణలో బతుకమ్మ సంబరాలు.. అంగరంగా వైభవంగా ప్రారంభమ య్యాయి. ఆడపడుచులు తొలిరోజు ఎంగిలి పూల బతుకమ్మను అందంగా పేర్చారు. సంప్రదాయ దుస్తులు ధరించి వాడలో ఒక్క చోట బతుకమ్మను పెట్టి, ఆడపడుచులు ఆడిపాడారు. చిన్నా పెద్దా తేడా లేకుండా బతుకమ్మ సంబరాల్లో పాల్గొన్నారు.

# శ్రీ దుర్గాదేవి అమ్మవారి కలశ స్థాపన ముహూర్త కార్యక్రమం



ఏలేశ్వరం,(అక్టోబర్ 03 జనం రిపోర్టర్) :ఏలేశ్వరం పట్టణంలోని దిబ్బలపాలెం సంతోష్ నగర్ లో శ్రీదుర్గాదేవి అమ్మవారి కలశ స్థాపన కార్యక్రమం ముహూర్తంను అజయ్,రంజిత్ చక్రవర్తి ఆధ్వర్యంలో ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీదేవి శరన్నవరాత్రులు తొమ్మిది రోజులు కుంకుమ పూజలు, హారతులు అమ్మవారికి నిత్యాలంకరణ జరుపబడుతుందని భక్తులు ప్రతిరోజూ వచ్చి తీర్థ ప్రసాదన్న స్వీకరించి అమ్మవారి కృపా కటాక్షం పొందగలరని వారు అన్నారు. అంతేకాకుండా పట్టణంలోని లింగవరం కాలనీలో జేవియర్ ట్రస్ట్ అధినేత జువ్విన వీర్రాజు,వీర రాఘవమ్మ ఆధ్వర్యంలో శరన్నవరాత్రి వేడుకలను ప్రారంభించారు. పట్టణంలోని మండలంలో ఉన్న గ్రామాలలో శ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఆలయాల వద్ద శరన్నవరాత్రి వేడుకలు ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు,కౌన్సిలర్ మూది నారాయణస్వామి, మీసాల సత్యం, చల్లా ప్రసాద్, కర్రి రాంబాబు,శిడగం సురేష్, పంబల కిరణ్,వమ్మి కృష్ణ, తదితర కమిటీ సభ్యులు,భక్తులు పాల్గొన్నారు.

# అన్నపూర్ణ కాలనీ ఎన్టిపిసి లో సిపిఐ ఎం 23వ.మహాసభలు నిర్వహించిన సిపిఎం నాయకులు...



రామగుండం (అక్టోబర్ 03 జనం రిపోర్టర్) : సిపిఐ (ఎం) 23వ. డివిజన్ శాఖ మహాసభలు 02-అక్టోబర్ -24 బుధవారం సాయంత్రం సిఐటియు ఆఫీస్, అన్నపూర్ణ కాలనీ,ఎన్టిపిసి లో తుమ్మల నారాయణరెడ్డి అధ్యక్షతన నిర్వహించారు. ఈ మహాసభలకు పెద్దపల్లి జిల్లా సిపిఎం పార్టీ కార్యదర్శివర్గ సభ్యులు ఎర్రవెల్లి ముత్యంరావు హాజరయ్యారు. ఈ మధ్యకాలంలో మరణించిన సిపిఎం పార్టీ నాయకులు బుద్ధదేవ్ భట్టాచార్య, జాతీయ ప్రధాన కార్యదర్శి సీతారాం ఏచూరి లకు సంతాపం తెలియజేశారు. అనంతరం జరిగిన మహాసభల్లో 23వ. డివిజన్లో పార్టీ తరపున చేసిన పోరాటాలు, కార్యక్రమాలపై సమీక్షించి, భవిష్యత్తు పోరాటాలను రూపొందించుకోవడం జరిగిందని, శాఖ సభ్యుల ఏకగ్రీవ ఆమోదంతో 23వ. డివిజన్ శాఖ కార్యదర్శిగా నాంసాని శంకర్ ను ఎన్నుకోవడం జరిగిందని, కార్యదర్శివర్గ సభ్యులు ముత్యంరావు తెలియజేశారు. అనంతరం శాఖ కార్యదర్శి నాంసాని శంకర్ మాట్లాడుతూ, విశ్వ భారతి స్కూల్ రోడ్డు గుంతల మయమైందని, అలాగే పీకే రామయ్య క్యాంపు నుండి మోడల్ స్కూల్ వరకు రోడ్డు పూర్తిగా ధ్వంసం అయిందని, నిత్యం స్కూల్ కి వెళ్లే పిల్లలు ఇబ్బందులకు గురవుతున్నారని, వెంటనే మున్సిపల్ అధికారులు స్పందించి రోడ్లను బాగు చేయించాలని డిమాండ్ చేశారు. మహాసభల్లో సిపిఎం పార్టీ నాయకులు దండ రాఘవరెడ్డి, తుమ్మల నారాయణరెడ్డి, ఎన్ విజయ్ కుమార్ పాల్గొన్నారు.

# ప్రశాంతమైన వాతావరణంలో దేవీ నవరాత్రి ఉత్సవాలు జరుపుకోవాలి...

రామగుండం కమిషనరేట్ పరిధిలో మొత్తం దుర్గామాత విగ్రహాలు (566) ఏర్పాటు చేయడం జరిగింది.....

-రామగుండం పోలీస్ కమిషనర్ ఎం.శ్రీనివాస్...




రామగుండం (అక్టోబర్ 03 జనం రిపోర్టర్) : రామగుండం పోలీస్ కమీషనరేట్ పరిధిలో దుర్గామాత ప్రతిష్టచాలనుకునే వారు సంభందింత పోలీస్ స్టేషన్ నుండి అనుమతి తీసుకోవాలి, దుర్గామాత విగ్రహాల కమిటీ మెంబర్ల పేర్లు అడ్రస్, సెలఫోన్ నంబర్లు పోలీసు స్టేషన్ లో ఇవ్వాలి, ఎలక్ట్రిసిటి డిపార్ట్మెంట్ వారి పర్మిషన్ తీసుకుని కరెంటు వాడాలి, దుర్గామాత మండపం రోడ్డు ప్రక్కన గాని ఖాళీ స్థలంలో గాని నిర్మించాలి, ట్రాఫిక్ ఇబ్బంది కలగకుండా చూడాలి, మండపాల వద్ద సత్ప్రవర్తన కలిగిన వాలంటీర్లను నియమించాలి, విగ్రహాలు ఏర్పాటు చేసిన వారు మండపాల వద్ద విధిగా ఒకటి లేదా రెండు సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి, అగ్ని ప్రమాదం జరగకుండా అనునిత్యం జాగర్తలు తీసుకోవాలి, ఇబ్బంది కలుగకుండా భక్తికి సంబంధించిన పాటలు మాత్రమే వేయాలి, దుర్గామాత మండపాలు యొక్క విగ్రహ ప్రతిష్ట నుండి మొదలుకొని నిమజ్జనం వరకు సంబంధిత ఆర్గనైజర్స్ పూర్తి భద్యత వహించవలెను, నిమజ్జనం కొరకు ఏ రోజు ఎక్కడికి ఏ మార్గం ద్వారా తీసుకువేల్తారు అనే సమాచారం సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు ముందుగానే తెలుపండి, పెద్దలు నిర్ణయించిన తేదీ లోపల నిమజ్జనం పూర్తి చేయాలి, మండపాల వద్ద కొత్త వ్యక్తులు సంచరించినచో , ఎటువంటి చిన్న సమాచారం ఉన్నా మీ దగ్గరలోని పోలీసులకు తెలుపండి, లేదా డయల్ 100 కు ఫోన్ చేసి తెలుపగలరు. దుర్గామాత మండపము వద్ద బ్యారికేటింగ్ కట్టాలి, రెచ్చగొట్టే పొస్టర్లు గాని, బ్యానర్లు గాని, కరపత్రాలను గాని పంచకూడదు, అంటించకూడదు. సోషల్ మీడియాలో వచ్చే అనవసర వదంతులను, పుకార్లు నమ్మరాదు. దుర్గ మాత విగ్రహాలు ఏర్పాటు చేసిన ప్రాంతాలలో షీ టీం సిబ్బంది మాఫ్టీ లో గమనిస్తూ ఉంటారు. గ్లూకోస్ పెట్రో కార్స్, నైట్ పెట్రోలింగ్ అధికారులు విగ్రహాలు ఏర్పాటు చేసిన ప్రాంతాలను అధికారులు సందర్శిస్తుంటారు. ప్రజల సౌకర్యం కొరకు పోలీసు నిఘా, భద్రత ఏర్పాటు చేయడం జరిగినది నిర్వాహకులు, ప్రజలు పోలీస్ వారి సలహాలు సూచనలు పాటిస్తూ, ప్రశాంతంగా దుర్గామాత పండుగ, నిమజ్జనం జరుపుకోవాలని సీపీ సూచించారు.

# లాభాల్లో వాటా పంపిణీ విషయంలో కార్మికులను తప్పు దోవ పట్టించిన కార్మిక సంఘాలు క్షమాపణ చెప్పాలి.....

గుర్తింపు సంఘం ఏఐటీయుసి అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్.....



రామగుండం (అక్టోబర్ 03 జనం రిపోర్టర్) :సింగరేణి లో లాభాల్లో వాటా ప్రకటన విషయం లో టిబిజికేఎస్ తో పాటు మరికొన్ని సంఘాలు వాస్తవాలు తెలుసుకోకుండా, కార్మికులను తప్పుదోవ పట్టించడం తో పాటు ఏఐటియుసి పై దుష్ప్రచారం చేశాయని, వెంటనే కార్మికుల కు క్షమాపణ చెప్పాలని, సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ఏఐటియుసి గుర్తింపు సంఘం అధ్యక్షులు వాసిరెడ్డి సీతారామయ్య డిమాండ్ చేశారు. గురువారం సింగరేణి ఆర్జీ వన్ ఏరియా లోని జిడికే వన్ ఇంక్లయిన్ లో జరిగిన గేట్ మీటింగ్ లో ఆయన పాల్గొని మాట్లాడుతూ, సింగరేణిలో 2023-24 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన లాభాల్లో వాటా 33శాతం పంపిణి విషయంలో ఏఐటియుసి అన్ని బావుల మీద కార్మికుల కు వాల్ పోస్టర్ల ద్వారా, గేట్ మీటింగ్ లలో చార్ట్ ద్వారా వివరించడం జరిగిందని, ఈ విషయంలో ఏవైనా తప్పులుంటే దేనికైనా ఏఐటియుసి సిద్ధమని, అసత్య ప్రచారాలు చేసిన కార్మిక సంఘాల నాయకులకు సవాలు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు. సింగరేణి లో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం ఏఐటియుసి ఎప్పుడు వాస్తవాలనే వెల్లడిస్తుందని ఆయన అన్నారు. సింగరేణి లో ఏఐటియుసి కి కార్మికుల ఆదరణ ఉంది కనుకనే ఏడుసార్లు జరిగిన గుర్తింపు సంఘం ఎన్నికల్లో, నాలుగు సార్లు ఏఐటియుసి గెలిచిందని ఆయన అన్నారు. సింగరేణి లో రానున్న రోజుల్లో తప్పనిసరిగా స్ట్రక్చర్, జెసిసి సమావేశాలు క్రమ పద్ధతిలో జరిగే విధంగా కృషి చేస్తూ ఎన్నికల ప్రణాళికను అమలు చేసే విధంగా సమస్యలపై పోరాడుతామని ఆయన తెలిపారు. సింగరేణి లో కార్మికుల కు అలవెన్సుల (పెర్క్స్) పై ఇన్కమ్ టాక్స్ యాజమాన్యం చెల్లించే విధంగా, మారుపేరుల మార్పు, డిపెండెంట్ ల యొక్క విజిలెన్స్ కేసులు,సొంత ఇంటి పథకం తదితర అనేక సమస్యల పరిష్కారానికి చిత్తశుద్ధితో పనిచేస్తామని ఆయన అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వం ఉన్నప్పుడు 10 ఏళ్లుగా పత్తాలేని ఐఎన్టీయూసీ ఇప్పుడు అన్ని మేమే చేస్తున్నామని చెప్పుకోవడం సిగ్గుచేటని ఆయన విమర్శించారు. ఐఎన్టీయుసి నాయకులు ప్రభుత్వం మాదే అని విర్రవీగేటప్పుడు సింగరేణి కి రావలసిన 33 వేల కోట్ల రూపాయలు ఎందుకు ఇప్పించడం లేదని ఆయన ప్రశ్నించారు...? ఎన్నికైన ప్రజా ప్రతినిధులు సింగరేణి లో ట్రేడ్ యూనియన్ కార్యకలాపాలను ఆటంక పరచడం, కంపెనీలో రాజకీయ జోక్యం చేసుకోవడం సరైనది కాదని ఆయన విమర్శించారు, ఎమ్మెల్యేలు, ఎం.పి లు సింగరేణి లో రాజకీయ జోక్యాన్ని మానుకోవాలని ఆయన హితవు పలికారు. గత ప్రభుత్వం ఎలా పతన మైందో గుణపాఠం నేర్చుకోక పోతే ఎలా...? అని ఆయన ప్రశ్నించారు చట్టబద్ధంగా కార్మికుల ఆదరణతో ఎన్నికైన ఏఐటియుసి గుర్తింపు సంఘంగా కంపెనీ రక్షణ కోసం,కార్మిక హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమిస్తామని, అవసరమైతే చట్ట బద్ధంగా సమ్మెలు చేసి హక్కులు సాధిస్తామని, కేంద్రం లో, రాష్ట్రంలో ఏ ప్రభుత్వం ఉన్నా కార్మికుల సమస్యలను పరిష్కరించేందుకు నిరంతరం పోరాటాలు ఏఐటియుసి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. ఏఐటియుసి ఆర్జీ వన్ బ్రాంచి ఉపాధ్యక్షులు సంకె అశోక్ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో ఏఐటియుసి ఉప ప్రధాన కార్యదర్శి మడ్డి ఎల్లా గౌడ్, కేంద్ర కార్యదర్శి కవ్వంపల్లి స్వామి, బ్రాంచి కార్యదర్శి ఆరెల్లి పోషం లు మాట్లాడగా, ఏఐటియుసి నాయకులు రంగు శ్రీనివాస్, ఎస్ వెంకట్ రెడ్డి, మానాల శ్రీనివాస్, ఎం.ఎ.గౌస్, నేరెళ్ళ తిరుపతి , గంగారపు చెంద్రయ్య, ఆర్ రాజేశ్వరరావు, ఎర్రగొల్ల చేరాలు తదితరులు పాల్గొన్నారు.

# చెత్త పన్ను రద్దు పట్ల హర్షం : తెదేపా నేత కందుల వేణు వర్ధన్



పొన్నూరు (అక్టోబర్ 03 జనం రిపోర్టర్) :చెత్త పన్ను రద్దు పట్ల హర్షం వ్యక్తం చేసిన ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ ఐక్యవేదిక గుంటూరు జిల్లా ఉపాధ్యక్షులు, తెనాలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నేత, పెదకాకాని మండలం తెలుగుదేశం పార్టీ నేత కందుల వేణు వర్ధన్ గురువారం తెనాలి మారిస్ పేట ఆయన నివాసం వద్ద కందుల వేణు వర్ధన్ మాట్లాడుతూ గత వైకాపా ప్రభుత్వంలో అడ్డగోలుగా చెత్త పై పన్ను వేసి జగన్ మోహన్ రెడ్డి ప్రజలను అధిక భారానికి గురి చేశారనీ, వైకాపా ప్రభుత్వం విధించిన పన్నును కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక రద్దు చేస్తానని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఎన్నికల ముందు హామీ ఇచ్చి మచిలీపట్నం లో స్వచ్ఛతా హీ సేవ కార్యక్రమం వేదికగా చెత్త పన్ను రద్దు చేస్తున్నట్లు ప్రకటించారనీ పేర్కొన్నారు. చెత్త పన్ను రద్దు పట్ల ప్రజలకు భారం తగ్గింది. గత 5 సంవత్సరాల కాలంలో చెత్త పన్ను పై చాలా ఇబ్బంది పడ్డారు. పైగా చెత్త పన్ను పై మాట్లాడిన నాయకులు పై అక్రమంగా కేసులు కూడా నమోదు చేసారనీ ఈ సందర్భంగా గుర్తు చేశారు. మాటకు కట్టుబడిన నాయకుడు కాబట్టి ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజల సమక్షంలో చెత్త పన్ను రద్దు చేస్తున్నట్లు తెలిపారు. కూటమి ప్రభుత్వం ప్రజల ప్రభుత్వం ప్రజల కోసమే ఆలోచిస్తుందనీ ప్రజల ఇబ్బందులను అర్థం చేసుకునే వ్యక్తులు ముఖ్యమంత్రి,ఉప ముఖ్యమంత్రి అవ్వడం ఆంధ్రపదేశ్ రాష్ట్ర ప్రజల అదృష్టం అన్నారు. స్వచ్ఛ ఆంధ్రపదేశ్ దిశగా ప్రజలు అందరూ ముందుకెళ్లాలని కందుల వేణు వర్ధన్ పిలుపునిచ్చారు.

# ఎన్సీపీ పార్టీ ఆధ్వర్యంలో.. ఉత్తమ బతుకమ్మలకు బహుమతుల ప్రదానం....



రామగుండం (అక్టోబర్ 03 జనం రిపోర్టర్) :స్థానిక పవర్ హౌస్ కాలనీలో మరియు మేడిపల్లి గ్రామంలో నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు గోలివాడ ప్రసన్న కుమార్ గంగపుత్ర ఆధ్వర్యంలో... బుదవారం రాత్రి ఎంగిలి పూల బతుకమ్మ పండుగ సందర్భంగా, ఉత్తమ బతుకమ్మలకు, ఉత్తమ గాయని, ఉత్తమ సాంప్రదాయ అలంకరణ విభాగాలలో బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమాలకు ఎన్సీపీ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మేకల శ్రీధర్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా మేకల శ్రీధర్ యాదవ్ మాట్లాడుతూ, “ బతుకమ్మ పండుగ ప్రకృతిని ఆరాదించే పెద్ద పండుగని, మహిళలందరి పండుగ బతుకమ్మ అని, అందరూ సంతోషంగా ఆడుకోవాలని, మహిళలు ఉత్సాహభరితంగా పండుగ జరుపుకోవాలనే ఉద్దేశంతో బహుమతులను అందజేస్తున్నామని” అన్నారు. తెలంగాణ మహిళా మిత్ర స్వచ్ఛంద సంస్థ అధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ న్యాయ నిర్ణేతగా వ్యవహరించారు. పవర్ హౌజ్ కాలనీలో ఉత్తమ బతుకమ్మ ప్రథమ బహుమతి పెసరి భారతి, ద్వితీయ బహుమతి రాసూరి లక్ష్మీ, ఉత్తమ గాయనీ కందుకూరి లక్ష్మమ్మ, ఉత్తమ సంప్రదాయ అలంకరణ సీనియర్ విభాగంలో గాదం రాద, జూనియర్ విభాగంలో ఆర్.ఆద్విక లు బహుమతులు గెలుచుకున్నారు. మేడిపల్లి గ్రామంలో ఉత్తమ బతుకమ్మ ప్రథమ బహుమతి గొల్లపల్లి లక్ష్మి, ద్వితీయ బహుమతి మామిడాల లత, తృతీయ బహుమతి దోనూరి జానకి లు గెలువగా, ఉత్తమ గాయనీ మడ్డి కవిత, ఉత్తమ సాంప్రదాయ అలంకరణ సిరి మహాలక్ష్మీ లు బహుమతులను గెలుపొందారు. ఈ కార్యక్రమంలో మహిళా నాయకురాల్లు దక్కుమల్ల సరిత లక్ష్మి, మేడగోని స్వప్న గౌడ్, మడ్డి అంబిక, రమణ, పిట్టల చంద్రకళ, గొల్లపల్లి విజయ, ఎన్సీపీ పార్టీ నాయకులు చెన్నూరి నాగరాజు, మొలుగూరి మహేష్, కుమ్మరి నాగార్జున, పొడిషెట్టి మణిదీప్ లతో పాటు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రేషన్ బియ్యం తరలిస్తే కఠిన చర్యలు: సిఐ కోటేశ్వరరావు





పొన్నూరు (అక్టోబర్ 03 జనం రిపోర్టర్) : అక్రమంగా రేషన్ తరలిస్తే కఠిన చర్యలు తప్పవని పొన్నూరు రూరల్ సీఐ యాదాల కోటేశ్వరరావు అన్నారు. గురువారం రూరల్ స్టేషన్ లో మీడియాతో మాట్లాడారు. గురువారం తెల్లవారుజామున ఉప్పరపాలెం గ్రామంలో 37 క్వింటాళ్ల రేషన్ బియ్యం తరలిస్తున్న లారీని డ్రైవర్ ను అదుపులోకి తీసుకొని కేసు నమోదు చేశామని పేర్కొన్నారు. రేషన్ బియ్యం లారీని అదుపులోకి తీసుకున్న రూరల్ ఎస్సైకిరణ్ బాబు, సిబ్బందిని అభినందించారు. కేసును జెసి కోర్టుకు పంపిస్తున్నట్లు తెలిపారు.

# యూనివర్సిటీ భూములను కబ్జా చేస్తున్న వారిపై, సహకరిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలి

-యూనివర్సిటీ భూములను కబ్జా చేస్తే ఖబర్దార్

-పి.డి.ఎస్.యూ ఆద్వర్యంలో మెయిన్ గేట్ వద్ద ధర్నా



నిజామాబాద్ జిల్లా (అక్టోబర్ 03 జనం రిపోర్టర్) : తెలంగాణ యూనివర్సిటీకి చెందిన 50 ఎకరాల భూమిని కాపాడాలని, కబ్జా చేస్తున్న వారిపై, సహకరిస్తున్న వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలని ప్రగతీ శీల ప్రజాసౌమ్య విద్యార్థి సంఘం (పి డి ఎస్ యు) జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా తెలంగాణ యూనివర్సిటీ మెయిన్ గేట్ ముందు పి డి.ఎస్. యూ ఆద్వర్యంలో ధర్నా నిర్వహించటం జరిగింది. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ తెలంగాణ విశ్వవిద్యాలయానికి అప్పటి రాష్ట్ర ప్రభుత్వం 578 ఎకరాల స్థలానికి కేటాయించడం జరిగిందని, కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు 50 ఎకరాల స్థలం కబ్జా చేశారని, విద్యార్థి పోరాటాలతో మరియు జిల్లా కోర్టులో కేసు వేసి విజయం సాధించడం జరిగిందన్నారు, ప్రస్తుతం యూనివర్సిటీ భూమిని హైకోర్టులో కేసు వేసి అన్యాయంగా అక్రమంగా రియల్ ఎస్టేట్ వ్యాపారులు తమ గుప్పిట్లోకి తెచ్చుకోవడానికి ప్రయత్నం చేస్తున్నారని, హైడ్రా పేరుతో ప్రభుత్వ భూములను ఎలా అయితే స్వాధీన పరుచు కుంటున్నారో యూనివర్సిటీ కి చెందిన ప్రభుత్వ భూమిని కూడా కాపాడాలని , కబ్జా చేస్తున్న వారిపై మరియు వారికి సహకరిస్తున్న యూనివర్సిటీ అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పి.డి.ఎస్.యూ నాయకులు ప్రిన్స్,రవీందర్,శివసాయి, వంశి , రాకేష్,స్రవంతి,రచన, గౌతమి ,ప్రియ,రమ్య తదితరులు పాల్గొన్నారు.

## బాసర జోన్ డ్యూటీ మీట్ కార్యక్రమం నిర్వహణ



నిజామాబాద్ జిల్లా **(అక్టోబర్ 03 జనం రిపోర్టర్)** :పోలీస్ విధినిర్వహణలో సామర్థ్యం పెంచడానికి తెలంగాణారాష్ట్రంలో మొదటి పోలీస్ డ్యూటీ మీట్ నిర్వహణలో భాగంగా ఈ రోజు నిజామాబాద్ పోలీస్ కమీషనరేటులో కార్యాలయంలో బాసర జోన్ డ్యూటీ మీట్ కార్యాక్రమం ( నిజామాబాద్, జగిత్యాల్, నిర్మల్, అదిలాబాద్ ) జిల్లాల వివిధ రంగాలలో పోటీలు నిర్వహించినారు. ఈ పోటీల ద్వారా పోలీస్ విభాగంలో కానిస్టేబుల్ స్థాయి నుండి సి.ఐ స్థాయి వరకు పని పద్ధతులు మెరుగుపడి ఇన్వేస్టిగేషన్ స్థాయిలు పెరుగుతాయి, పనిలో పోటీతత్వం అలవాటుపడుతుంది. సైంటిఫిక్ ఇన్వేస్టిగేషన్, ఫింగర్ ప్రింట్ ఇన్వేస్టిగేషన్ కోసం ఎంపికలో భాగంగా నేడు నిజామాబాద్ పోలీస్ కమీషనరేటులో నేరాలు జరిగినప్పుడు అట్టి నేరస్థలంలో సేకరించవలసిన నేర సమాచారం కోసం " పోలీస్ క్లూస్ " ఏ విధంగా సేకరించాల అనేదని కోసం ఎంపిక పరీక్షలు నిర్వహించడం జరిగింది.ఇందులో భాగంగా పోలీస్ హెడ్ క్వార్టర్స్ గ్రౌండ్, పోలీస్ కమాండ్ కంట్రోల్ కార్యలయం, పోలీస్ కార్యాలయం యందు నిజామాబాద్ పోలీస్ కమీషనర్ శ్రీ కల్మేశ్వర్ సింగెనవార్, ఐ.పి.యస్., సమక్షం లో సి.ఐలు, ఎస్.ఐలు మరియు సిబ్బందికి ఎంపిక పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇందులో సైంటిఫిక్ ఎవిడెన్స్, కంప్యూటర్స్, డాగ్స్క్వాడ్, ప్రొఫెషనల్ ఫోటోగ్రఫీ, ఎక్స్ ప్లోజింగ్స్ నార్కోటిక్ , క్రైమ్ ఇన్వేస్టిగేషన్ , తదితర అంశాల కోసం ఎంపికలు నిర్వహించడం జరిగింది. ఈ ఎంపికలు రెండు రోజుల పాటు నిర్వహించడం జరుగుతుంది. ఇందులో మంచి ప్రతిభ కనబర్చిన వారిని రాష్ట్ర స్థాయిలో జరిగే డ్యూటీ మీట్ కార్యాక్రమానికి పంపడం జరుగుతుంది. ఈ కార్యాక్రమంలో నిజామాబాద్ అదనపు డి.సి.పి (అడ్మిన్) కోటేశ్వర రావ్, అదనపు డి.సి.పి ( ఎ.ఆర్ ) శంకర్ నాయక్, సి.సి.ఎస్. ఎ.సి.పి నాగవేంద్ర చారీ, సి.సి.ఆర్.బి ఎ.సి.పి రవిందర్ రెడ్డి, ఫోరెన్సిక్స్ హెచ్.ఓ.డి డా? నాగమోహన్, సి.సి.ఎస్ సి.ఐ ఎ.సురేష్, సి.టి.సి సి.ఐ శివరామ్, సైబర్ క్రైమ్ సి.ఐ శ్మఖీద్ పాషా మరియు జగిత్యాల్, నిజామాబాద్, నిర్మల్, అదిలాబాద్ సి.ఐలు, ఎస్.ఐలు తదితరులు పాల్గొన్నారు.

## ఖరీఫ్ 2024-25 వరి ధాన్యం సేకరణకు అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ సంబంధిత అధికారులను ఆదేశించారు..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి **(అక్టోబర్ 03 జనం రిపోర్టర్) :** గురువారం సచివాలయం నుండి రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి శాంత కుమారి లతో కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఖరీఫ్ 2024-25 సీజన్ వరి ధాన్యం సేకరణ, డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థుల ఉపాధ్యాయ నియామక ప్రక్రియపై జిల్లా కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... వరి ధాన్యం సేకరణలో భాగంగా రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మౌలిక సదుపాయాలు సమకూర్చాలని ఆదేశించారు. వరి ధాన్యం సేకరణ కేంద్రాల వద్ద త్రాగునీరు, టెంట్లను ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థుల ధృవీకరణ పత్రాల పరిశీలన పూర్తి చేయలని అధికారులను ఆదే



శించారు. ఈనెల 9వ తేదీన లాల్ బహదూర్ స్టేడియంలో ఎంపికైన ఉపాధ్యాయులకు నియామక పత్రాలు అందజేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులను ఉద్దేశించి మాట్లాడుతూ... రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా వరి ధాన్యం సేకరణ కేంద్రాలను పరిశీలించి, ఖరీఫ్ సీజన్ కు సంబంధించిన ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అన్ని సౌకర్యాలను ఏర్పాటు చేసుకోవాలని ఆయన అధికారులకు సూచించారు. వరి సేకరణ కేంద్రాల్లో



వ్యవసాయ శాఖ అధికారులు, పౌరసరఫరాల అధికారులు సమన్వయంతో సమిష్టిగా పనిచేసి వరి ధాన్యం సేకరణ సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ సూచించారు. దొడ్డు బియ్యం, సన్న బియ్యం వేరువేరుగా సేకరించే విధంగా ప్రణాళిక బద్ధంగా కార్యాచరణ రూపొందించుకోవాలని కలెక్టర్ సూచించారు. ధాన్యం సేకరణ కేంద్రాల్లో తాడిపత్రిలో, తేమ మిషన్లు అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని, అదేవిధంగా గోనె సంచులు సమృద్ధిగా అందుబాటులో ఉండే విధంగా చూసుకోవాలని కలెక్టర్ తెలిపారు. డీఎస్సీలో ఎంపికైన అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియను అక్టోబర్ 5 లోపు పూర్తిచేయాలని జిల్లా విద్యాశాఖ అధికారిని రేణుకా దేవిని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. ధ్రువీకరణ పత్రాల పరిశీలనను క్షుణ్ణంగా పరిశీలించి ఉపాధ్యాయుల ఎంపిక ప్రక్రియ సజావుగా జరగాలని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ కే.నారాయణ రెడ్డి, అదనపు కలెక్టర్లు లింగ నాయక్, సుధీర్, తాండూరు సబ్ కలెక్టర్ ఉమా శంకర్ ప్రసాద్, అసిస్టెంట్ కలెక్టర్ ఉమా హారతి, డి ఆర్ డి ఓ శ్రీనివాస్, డి సి ఎస్ ఓ మోహన్ బాబు, డిఎంసిఎస్ విజయలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికా మోహన్ రెడ్డి, వివిధ అనుబంధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## బూచేపల్లి ప్రమాణస్వీకరానికి వేలాదిగా తరలి రండి

### కనిగిరినియోజకవర్గం వైసీపీ ఇంచార్జి దద్దాల



కనిగిరి **(అక్టోబర్ 03 జనం రిపోర్టర్)** :నేడు అనగా శుక్రవారం దర్శి శ్యాసన సభ్యులు బూచేపల్లి శివప్రసాద్ రెడ్డి వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రకాశం జిల్లా అధ్యక్షులుగా ప్రమాణం చేయుచున్న సందర్భంగా కనిగిరి నియోజకవర్గం నుండి వేలాది మంది వైసీపీ కార్యకర్తలు పాల్గొనాలని కనిగిరి నియోజకవర్గం వైసీపి ఇంచార్జి దద్దాల నారాయణ యాదవ్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు.ఒంగోలు బైపాస్ రోడ్డు లోని వైసీపీ నూతన కార్యాలయంలో ఉదయం 10 గంటలకు ప్రమాణజరుగుతుందని తెలిపారు. నియోజకవర్గంలోని వివిధ హెూదాలలో ఉన్న ప్రజాప్రతినిధులు, మున్సిపాలిటీ, మండల, గ్రామ స్థాయి వైసీపీ నాయకులు, కార్యకర్తలు, సోషల్ మీడియా సభ్యులు,అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గోని ఈ కార్యక్రమాన్ని విజవంతం చేయాలని ఆయన కొరకు

## శ్రీ వినాయక యూత్ క్లబ్ ఆద్వర్యం లో దేవి నవరాత్రోత్సవాలు ....



చొప్పదండి, **(అక్టోబర్ 03 జనం రిపోర్టర్)** :శరనవరాత్రుల్లో భాగంగా మండలం లో దేవి నవరాత్రులు అంగరంగ వైభవంగ ప్రారంభ మయ్యాయి. మండల పరిధి లోని వెదురుగట్ట గ్రామంలో స్థానిక పద్మ శాలి వీధిలో శ్రీ వినాయక యూత్ క్లబ్ అద్వర్యం లో ప్రతి ఏడు లాగే ఈయేడు కూడా గురువారం ఘనంగా ప్రారంభించారు. మిరుమిట్లు గొలిపేలా మండపాన్ని విద్యుత్ ది పాలతో సుందరంగా తీర్చి దిద్ది అందులో అమ్మవారి ప్రతిమను పెట్టారు.ఈ సందర్భంగా నిర్వాకులు మాట్లాడుతూ....గత 20 ఏళ్లుగా దేవి నవరాత్రులు అత్యంత భక్తి శ్రద్దలతో నియమ నిబంధనలతో నిర్వహిస్తున్నామని మేము కోరిన కోరికలు నెరవేరుతున్నాయని అన్నారు. ఈ తొమ్మి రోజుల పాటు అమ్మవారు తొమ్మిది అవతారాల రూపంలో అలంకరిస్తామని ప్రతి రోజు ఉదయం సాయంత్రం ప్రత్యేక పూజలు ఉంటాయన్నారు ఈ తొమ్మిది రోజులు అమ్మవారికి ఆయా రోజును బట్టి ప్రసాదంగా పులిహార ,లడ్డు, చక్ర పొంగలి ,బెల్లపు పొంగలి ,శెనిగలు ,నివేదనగా సమర్పించడం తో పాటు ఈ తొమ్మిది రోజులు ఆయా రోజును బట్టి తొమ్మిది రకాల చీరలతో అమ్మవారిని అలకరిస్తున్నట్లు తెలిపారు మొదటి రోజున ఉత్తర భారతంలో కలశాన్ని ప్రతిష్టించి, శైలపుత్రి దేవిని గా పూజించారు ఈ రోజు అమ్మవారు బాలాత్రిపుర సుందరీ దేవిగా భక్తులకు దర్శనం ఇచ్చారు . రెండోరోజు అమ్మవారు వేదమాత శ్రీ గాయత్రీ దేవిగా ,మూడో రోజు అమ్మవారు ప్రాణకోటి ఆకలి తీర్చే అన్నపూర్ణ మాతగా, నాలుగోరోజు అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరీ దేవిగా ఐదో రోజు అమ్మవారు శ్రీ చండీ దేవిగా ,ఆరో రోజు అమ్మవారు శ్రీ మహాలక్ష్మి దేవిగా ,ఏడో రోజు అమ్మవారు సరస్వతీ దేవి రూపంలో ,ఎనిమిదో రోజు దుర్గాష్టమి. అమ్మవారు ఈ రోజున దుర్గతులను రూపుమాపే దుర్గావతారంలో , తొమ్మిదో రోజు మహర్నవమి. ఈ రోజున అమ్మవారు మహిషాసుర మర్ధినిగా భక్తులకు భక్తుల కు దర్శనం ఇవ్వనున్నట్లు నిర్వాకులు చెప్పారు చివరి రోజు అమ్మవారిని డప్పు చప్పుళ్లతో బాజా బజంత్రీల కోలాట నృత్యాలతో రథం పై గ్రామా ప్రధాన వీధుల గుండా శోభా యాత్ర నిర్వహించి చెరువులో నిమర్జనం చేయనున్నట్లు శ్రీ వినాయక యూత్ క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు అనుమాండ్ల వినోద్ (బిట్టు) సిరిపురం కమలాకర్ తెలిపారు.

# డాక్టర్ బిఆర్ అంబేద్కర్ యూనివర్సిటీ లో స్పార్క్ చైర్మన్ సందీప్ కు ఘనసత్కారం





ఏలేశ్వరం,**(అక్టోబర్ 03 జనం రిపోర్టర్)** :డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విశ్వవిద్యాలయం శ్రీకాకుళం లో గురువారం జరిగిన సైబర్ బూట్ క్యాంప్ మరియు డిజిటల్ సెక్యూరిటీ సదస్సుకు స్పార్క్ చైర్మన్ సాయి సందీప్ ను ముఖ్య అతిథిగా ఆహ్వానించారు ,స్పార్క్(సైంటిఫిక్ ప్రోగ్రాం ఫర్ అకాడమిక్ అండ్ రీసెర్చ్ క్యూబ్)ఫౌండేషన్ చైర్మన్ సైబర్ బూట్ క్యాంప్ మరియు డిజిటల్ సెక్యూరిటీ సదస్సులో విద్యార్థులకు మరియు ప్రొఫెసర్లకు శ్రీకాకుళం పోలీస్ డిపార్ట్మెంట్ తో కలిసి సదస్సులో రియల్ టైం ఎక్సీరియన్స్ హ్యాకింగ్ పై యూనివర్సిటీ విద్యార్థులతో మరియు ప్రొఫెసర్స్ తోప్రాక్టికల్ గా చేసి చూపించారు అలాగే సైబర్ సెక్యూరిటీ కెరియర్ ను ఎలా ఎంచుకోవాలి విమెన్ స్ఫై అటాక్స్, నెట్వర్క్ సెక్యూరిటీ అంశాలపై గెస్ట్ లెక్చర్ ఇచ్చారు. మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం నుండి మొట్టమొదటి శాస్త్రీయ సాంకేతిక అంతరిక్ష సంస్థగా ఎంపికయ్యారు అంతరిక్ష మరియు సైబర్ సాంకేతిక విద్య కోసం కృషి చేస్తున్న ఏకైక సంస్థగా ఇప్పటికే చాలా రికార్డులు సాధించారు.ఇప్పటికే మన ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మొట్టమొదటి సైబర్ ప్రోలాక్ ప్రాజెక్టు స్థాపించారు,ఇప్పటికే సైబర్ సెక్యూరిటీ అవగాహన సదస్సులను విద్యార్థులకు పోలీస్ డిపార్ట్మెంట్ కు ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్ కు వర్క్ షాపులను నిర్వహించారు సైబర్ దాడులు మరియు డిజిటల్ వార్స్ నుండి విద్యార్థులను మరియు సమాజాన్ని కాపాడడమే లక్ష్యంగా పెట్టుకున్న స్పార్క్ సంస్థ చేస్తున్నా ఈ కార్యక్రమాలు చాలా గొప్పవని అతి చిన్న వయసులోని ఇన్ని రికార్డులు సాధించడం చాలా గర్వకారణమని అంబేద్కర్ యూనివర్సిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ కె. రెమి రజని స్పార్క్ చైర్మన్ సాయి సందీప్ ను ఘనంగా యూనివర్సిటీ జ్ఞాపికతో సత్కరించారు అలాగే ఇలాంటి కార్యక్రమాలు యూనివర్సిటీ లో నిర్వహించడం ఇదే మొదటిసారి అని ఈ కార్యక్రమం వల్ల చాలా విషయాలు నేర్చుకొని సైబర్ దాడిల నుండి రక్షించుకోవడం ప్రాక్టికల్ గా చేసి చూపించడం ద్వారా కొత్త అనుభూతిని పొందామని యూనివర్సిటీ రిజిస్టర్ ప్రొఫెసర్ పి సుజాత అన్నారు.శ్రీకాకుళం పోలీస్ డిపార్ట్మెంట్ నుండి విచ్చేసిన సర్కిల్ ఇన్స్పెక్టర్ అవతారం మాట్లాడుతూ ఈ రోజుల్లో ప్రతి ఒక్కరూ సైబర్ పరిజ్ఞానం కలిగి ఉండాలని సైబర్ క్రైమ్ పై సందీప్ వివరించిన అంశాలు భవిష్యత్తులో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాల్లో సదస్సులు నిర్వహించాలని ఆ సదస్సులకు మా పోలీస్ డిపార్ట్మెంట్ నుండి ఎప్పుడు సహకారం ఉంటుందని చెప్పారు, స్పార్క్ సీఈఓ సాయి ప్రదీప్ మాట్లాడుతూ ఈ విశ్వవిద్యాలయంలో ఇంతటి కార్యక్రమం నిర్వహించడం వలన సంస్థకు మంచి గుర్తింపు వచ్చిందని స్పార్క్ సంస్థ సభ్యులు చైర్మన్ కు అభినందనలు తెలియజేశారు ప్రతి యువత ఇటువంటి మంచి ఆధునికత మరియు సాంకేతిక దశలో వెళ్లాలని తెలియజేశారు ఇటువంటి వారిని ఆదర్శంగా తీసుకొని సమాజానికి సహాయపడాలని స్పార్క్ బృందాన్ని పలువురు మెచ్చుకున్నారు.ఈ కార్యక్రమంలో స్పార్క్ కోఆర్డినేటర్స్ ఆదిత్య ,రవి ఈసీఈ ఇంజనీరింగ్ హెచ్ ఓ డి .శ్రావణి స్పార్క్ సభ్యులు జశ్వంత్,గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## మద్యం షాపులకు దరఖాస్తులు ఆహ్వానం.



పొన్నూరు **(అక్టోబర్ 03 జనం రిపోర్టర్)** :ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతన మద్యం పాలసీ లో భాగంగా గుంటూరు జిల్లా కలెక్టర్ విజిట్ నోటిఫికేషన్ ఇచ్చారని పొన్నూరు వహిబిషన్ అండ్ ఎక్సైజ్ సీఐ రమేష్ తెలిపారు. పొన్నూరు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ కార్యాలయంలో గురువారం మీడియాతో మాట్లాడారు.పొన్నూరు పరిధిలో మొత్తం (12) మద్యం దుకాణాలు నోటిఫై చెయ్యటం జరిగిందనీ పొన్నూరు మున్సిపాలిటీ లో 4 దుకాణాలు లైసెన్స్ ఫీజు రూ.65 లక్షలు, పొన్నూరు రూరల్ లో 3 దుకాణాలు లైసెన్స్ ఫీజు రూ.65 లక్షలు, కాకుమాను మండలంలో 2 దుకాణాలు 55 లక్షలు, పెదనందిపాడు మండలం లో 3 దుకాణాలు లైసెన్స్ ఫీజు రూ. 55 లక్షలు నోటిఫై చెయ్యటం జరిగిందన్నారు మద్యం దుకాణాలు కొరకు దరఖాస్తు చేసుకొనే వారు ఆన్లైన్లో ఈ లో రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. ఒక వేళ లో చేసుకునే వారు వివరాలు కొరకు ప్రోహిబిషన్ ఎక్సైజ్ స్టేషన్, పొన్నూరు నందు సంప్రదించవలెను. అదే విధంగా దరఖాస్తు చేసుకునే వాళ్ళు పొన్నూరు స్టేషన్ నందు చేసుకో వచ్చునీ పేర్కొన్నారు..

## మానసిక ఆరోగ్యం పై అవగాహన సమావేశాలు..

### టీపిఏ జిల్లా అధ్యక్షుడు ఎఱ్ఱా మల్లేశం



**(అక్టోబర్ 03 జనం రిపోర్టర్) :** ప్రపంచ మానసిక ఆరోగ్య దినం సందర్భంగా పనులు నిర్వహించే ప్రదేశాలలో మానసిక ఆరోగ్యం పై అవగాహన సమావేశములు నిర్వహించనున్నట్లు తెలంగాణ సైకాలజిస్ట్ అసోసియేషన్(టీ పి ఏ)జిల్లా అధ్యక్షుడు ఎఱ్ఱా మల్లేశం అన్నారు.. రేకుర్తి డిఫెన్స్ అకాడమీ లో జిల్లాస్థాయి సైకాలజిస్ట సమావేశాన్ని నిర్వహించారు.. ఈ సమావేశానికి అధ్యక్షత వహించిన ఆయన మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ ఈ యేడు పని ప్రదేశాలలో మానసిక ఆరోగ్యం పై చర్చించుటకు ప్రాధాన్యత ఇవ్వాలని థీమ్ (అంశం) కలిగి ఉందని ఆ ప్రకారమే వివిధ ప్రదేశాల్లో పని చేసే వారికి మానసిక ఆరోగ్యం పై అవగాహన కల్పించనున్న ట్లు తెలిపారు.. ఈనెల 10న ప్రపంచ మానసిక ఆరోగ్య దినం సందర్భంగా జిల్లాలో వివిధ ప్రదేశాల్లో అవగాహన సదస్సులు నిర్వహించుటకు రాష్ట్ర సంఘం నిర్ణయించిందని అన్నారు.. మానసిక ఆరోగ్యంతోనే ఆనంద జీవితం కలుగుతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరికి మానసిక ఆరోగ్యం పై అవగాహన అవసరమని అన్నారు.. వివిధ ఆర్గనైజేషన్లు వివిధ సంస్థలు,లేదా కర్మాగారాలు తదితర చోట్ల పనిచేసే వారు ఒత్తిడికి గురై ఇబ్బందులు పడుతున్నారని అన్నారు... కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సోరుపాక ఐలయ్య, ఉపాధ్యక్షుడు గాలిపెల్లి నాగేశ్వర్, రామగిరి రాధిక తదితరులు పాల్గొన్నారు.

## నిజామాబాద్ టిఎస్ఆర్ టిసి బస్టాండ్ లో "స్వచ్ఛత హి సేవా" శ్రమదానం

### స్వచ్ఛతను ఓ జీవన విధానంగా మార్చుకోవలి : డిపో మేనేజర్ ఆనంద్



నిజామాబాద్, **(అక్టోబర్ 03 జనం రిపోర్టర్)** : నిజామాబాద్ టిఎస్ఆర్ టిసి బస్టాండ్ లో సీబీసీ మరియు నెహ్రూ యువ కేంద్రం ఆధ్వర్యంలో గురువారం టిఎస్ఆర్ టిసి బస్టాండ్ లో "స్వచ్ఛత హి సేవా" శ్రమదానం నిర్వహించారు. ఈ సందర్భంగా డిపో మేనేజర్ ఆనంద్ మాట్లాడుతూ...."స్వచ్ఛత హి సేవా" కార్యక్రమాన్ని టిఎస్ఆర్టిసి బస్టాండ్ లో సీబీసీ మరియు ఎన్ వైకె ఆధ్వర్యంలో నిర్వహించడం చాలా అభినందించదగ్గ విషయం అన్నారు. 'స్వభావ్ స్వచ్ఛత - సంస్కార్ స్వచ్ఛత' నినాదంతో ఈ ఏడాది "స్వచ్ఛత హి సేవా" లో భాగంగా పరిసరాల పరిశుభ్రతను కాపాడుకోవలన్నారు. స్వచ్ఛతను ఓ జీవన విధానంగా మార్చుకోవలన్నారు. స్వచ్ఛతా కార్యక్రమాల్లో ప్రతి ఒక్కరూ చురుగ్గా పాల్గొని స్వచ్ఛత పట్ల అవగాహన కలిగి ఉండలన్నారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ బ్యూరో ఆఫ్ కమ్యూనికేషన్ ఫీల్డ్ పబ్లిసిటీ ఆఫీసర్ బి.ధర్మ నాయక్, జిల్లా యువజన అధికారిణి శైలి బెల్లల్, బస్ స్టేషన్ మేనేజర్ శివ రాజమ్మ, సిబిసి ఎఫ్ పీఏ రషిద్, టిఎస్ ఆర్ టిసి సిబ్బంది, పాల్గొన్నారు.

## విజ్ఞాన్స్‌లో 30ఎమ్ జీనోమిక్స్ సెంటర్ ప్రారంభం.



పొన్నూరు **(అక్టోబర్ 03 జనం రిపోర్టర్)** :చేబ్రోలు మండలం వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలో హైదరాబాద్‌లోని 30ఎమ్ జీనోమిక్స్ స్టార్టప్ కంపెనీ తన సెంటర్‌ను గురువారం ప్రారంభించిందని వర్సిటీ వైస్ చాన్స్‌లర్ కల్నల్, ప్రొఫెసర్ పీ.నాగభూషణ్ తెలిపారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి వైస్ చాన్స్‌లర్ ముఖ్య అతిథిగా హాజరై డీఎస్టీ సపోర్టెడ్ విజ్ఞాన్స్ టీబీఐ, 30ఎమ్ జీనోమిక్స్ స్టార్టప్ కంపెనీల సంయుక్త ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన "మినీ డీఎన్ఏ ల్యాబ్" సెంటర్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రపంచ మానవాళిలో ఎవరైనా ఒకే రోగంతో బాధపడుతున్న వివిధ రకాల వ్యక్తులకు ఒకే రకమైన వైద్యం సరిపోదని, వారి డీఎన్ఏల ఆధారంగా పర్సనలైజ్డ్ వైద్యం అవసరమన్నారు. అందుకునుగుణంగా 30ఎమ్ జీనోమిక్స్ స్టార్టప్ కంపెనీ పర్సనలైజ్డ్ మెడిసిన్‌లో భాగంగా ఫార్మకోజెనిటిక్స్ అప్రోచ్ ద్వారా ఔషధానికి సంబంధించిన డోస్‌లను ముందుగానే గుర్తించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా ఈ ల్యాబ్‌లో నిర్వహించే పరీక్షల ద్వారా సడెన్ కార్డియక్ అరెస్ట్‌లకు గురయ్యే అవకాశం ఉన్న వారిని ముందుగానే గుర్తించవచ్చునన్నారు. ఇలా గుర్తించినవారిలో కార్డియక్ అరెస్ట్‌కు గురి అవ్వకుండా 80 శాతం మంది ప్రజలను నివారించవచ్చునని పేర్కొన్నారు. వీటితో పాటు ఎవరైతే భవిష్యత్‌లో బట్టతలకు గురయ్యే అవకాశం ఉందో వారిని కూడా గుర్తించవచ్చునన్నారు. ఈ కార్డియక్ స్క్రీనింగ్ టెస్ట్, బట్టతల టెస్ట్‌ను కేవలం రూ.499లకే నిర్వహించి 24 గంటల్లోనే రిపోర్ట్ ఇస్తారని వెల్లడించారు. అనంతరం 30ఎమ్ జీనోమిక్స్ స్టార్టప్ కంపెనీలో ఉద్యోగాలు పొందిన విద్యార్థులకు నియామక పత్రాలను అందజేసారు. కార్యక్రమంలో 30ఎమ్ జీనోమిక్స్ స్టార్టప్ కంపెనీ చీఫ్ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ బెన్నెట్ బాస్కోదాస్, రిజిస్ట్రార్ డాక్టర్ ఎంఎస్ రఘునాథన్, 30ఎమ్ జీనోమిక్స్ డైరక్టర్లు పావని, ఆయా విభాగాల డీన్లు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## జిల్లా కలెక్టర్ వికారాబాద్ ఆదేశానుసారం జిల్లాలో వివిధ ఎస్ ఏ,ఎల్ పి, పి ఈ టి, పిడి, మరియు ఎస్ జి టి పోస్టులకు గాను 1:3 నిష్పత్తిలో ఎంపికైన అందరూ అభ్యర్థుల హాజరు జాబితా..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి **(అక్టోబర్ 03 జనం రిపోర్టర్) :** వికారాబాద్ జిల్లా కలెక్టర్ అధికారిక వెబ్సైట్లో ప్రచురించడం జరిగింది. కావున 1:3 జాబితాలో ఉన్న అన్ని సబ్జెక్టుల అభ్యర్థులు వెంటనే సర్టిఫికెట్ వెరిఫికేషన్ వారికి కేటాయించిన సెంటర్లు అనగా ఎస్ జి టి పోస్టులకు డైట్ కళాశాల వికారాబాద్ మరియు ఎస్ ఏ,ఎల్ పి వీటి,బిడి పోస్టులకు జడ్పీహెచ్ఎస్ శివారెడ్డిపేట్ పాఠశాలలో ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు 04.10.2024 మరియు 05.10.2024 తేదీలలో హాజరు కాగలరని విజ్ఞప్తి చేయడం జరుగుతుంది. వికారాబాద్ జిల్లా,కలెక్టర్ ను కోరమైందిపూర్తిగా వెరిఫికేషన్ సమయం కేవలం 2 రోజులే మిగిలి ఉన్నందున అభ్యర్థులందరూ త్వరగా వారి సర్టిఫికెట్ వెరిఫికేషన్ పూర్తి చేసుకోగలరని కోరడమైనది.

## తప్పిదాలకు తావులేకుండా సమగ్రంగా డిజిటల్ కార్డుల సర్వే

### కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు



నిజామాబాద్, **(అక్టోబర్ 03 జనం రిపోర్టర్) :** కుటుంబ సభ్యుల వివరాల సేకరణ, డిజిటల్ కార్డుల జారీ కోసం పైలట్ ప్రాజెక్టు కింద చేపట్టిన సర్వేను పకడ్బందీగా నిర్వహించాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులను ఆదేశించారు. నిజామాబాద్ రూరల్ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలోని డిచ్పల్లి మండలం సాంపల్లిలో, ఆర్మూర్ అసెంబ్లీ సెగ్మెంట్ పరిధిలోని మున్సిపల్ వార్డు నెంబర్-2 పరిధిలో కొనసాగుతున్న డిజిటల్ కార్డుల సర్వే ప్రక్రియను కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు గురువారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఫ్యామిలీ డేటా బేస్ ఆధారంగా అధికారులు సర్వే నిర్వహిస్తున్న తీరును పరిశీలించి పలు సూచనలు చేశారు. ఎలాంటి తప్పిదాలకు అవకాశం లేకుండా అన్ని వివరాలను సక్రమంగా పొందుపర్చాలని అన్నారు. ఇంటి నెంబరు, చిరునామా, కుటుంబ యజమాని ఎవరు, ఇతర కుటుంబ సభ్యులకు యజమానితో గల సంబంధం వంటి వివరాలను పక్కాగా సేకరించాలని కలెక్టర్ సూచించారు. నిర్ణీత సమయంలోపు పైలెట్ సర్వేను పూర్తి చేయాలని, ప్రతి ఇంటిని సందర్శిస్తూ ఏ ఒక్క కుటుంబం కూడా తప్పిపోకుండా నూటికి నూరు శాతం డిజిటల్ సర్వే నిర్వహించాలని ఆదేశించారు. సర్వే ప్రక్రియను పకడ్బందీగా పర్యవేక్షించాలని సంబంధిత అధికారులకు సూచించారు. కాగా, డిజిటల్ కార్డుల పైలెట్ సర్వే కోసం జిల్లాలోని ఆర్మూర్ నియోజకవర్గానికి సంబంధించి రాంపూర్ గ్రామంతో పాటు ఆర్మూర్ మున్సిపల్ పట్టణంలోని వార్డు నెం-2 ను ఎంపిక చేయడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. అదేవిధంగా బాల్కొండ సెగ్మెంట్లో బాల్కొండ మండలం శ్రీరాంపూర్, భీంగల్ మున్సిపల్ 7 వార్డును, బోధన్ నియోజకవర్గంలో బోధన్ మండలం లంగ్దాపూర్, బోధన్ మున్సిపాలిటీలోని 25వ వార్డును, నిజామాబాద్ అర్బన్ నియోజకవర్గానికి సంబంధించి 38, 45వ డివిజన్లను, నిజామాబాద్ రూరల్ నియోజకవర్గం పరిధిలో డిచ్పల్లి మండలం సాంపల్లి, నిజామాబాద్ నగరపాలక సంస్థ పరిధిలోని 3వ డివిజన్ ను పైలెట్ ప్రాజెక్ట్ కింద ఎంపిక చేసి డిజిటల్ సర్వే ప్రక్రియ జరిపిస్తున్నామని కలెక్టర్ వివరించారు. కలెక్టర్ వెంట బోధన్ ఆర్డీఓ రాజాగౌడ్, సంబంధిత అధికారులు ఉన్నారు.

## రామగుండం మండలంలోని పాములపెట్, విల్లేజి రామగుండం లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మక్కన్ సింగ్...



రామగుండం **(అక్టోబర్ 03 జనం రిపోర్టర్)** :రామగుండం మండలంలోని పాములపెట్, విల్లేజి రామగుండం లో వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే మక్కన్ సింగ్. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ,మొత్తం 55.1 లక్షల రూపాయలు రెమెడియాషన్ ప్లాన్, నేచురల్ కమ్యూనిటీ ఆగ్మెంటేషన్ ఎనివిరోన్మెంట్ నిధులు 4 కోట్ల నుండి ఈ అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది అని ఎమ్మెల్యే మక్కన్ సింగ్ తెలియజేయడం జరిగింది. మన రామగుండం లో మనం 800 విద్యుత్ ప్లాంట్ నిర్మాణం కోసం 8 వేల కోట్ల రూపాయల తో శంకుస్థాపన కార్యక్రమాన్ని నిర్వహించుకున్నాం. అదేవిధంగా గోదావరి ఖనిలో 500 ల కోట్ల తో మరో విద్యుత్ కేంద్రానికి సైతం శంకుస్థాపన చేయడం జరిగింది.ఇంత తక్కువ సమయంలో నే రామగుండం అభివృద్ధి కోసం నేను అడుగగానే నిధులు కేటాయించిన తెలంగాణ ముఖ్యమంత్రి కి , అదేవిధంగా ఉప ముఖ్య మంత్రి కి, మన ముందు ఉండి మనకు అండదండలు అందిస్తున్న మన ఐటీ మంత్రి వర్యులు శ్రీధర్ బాబు కి , తెలంగాణ మంత్రులకు ఈ సందర్భంగా నా రామగుండం ప్రజల పక్షాన ధన్యవాదాలు తెలుపుచున్నాను అని అన్నారు. ఈ కార్యక్రమంలో సింగరేణి ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్ సంబంధిత అధికారులు, కార్పొరేటర్లు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, డివిజన్ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

# నగరంలో పలు అభివృద్ధి కార్యక్రమలకు భూమి పూజ చేసిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్



నిజామాబాద్ జిల్లా (అక్టోబర్ 03 జనం రిపోర్టర్) :ఇందూర్ నగరం : 20 వ డివిజన్ మరియు 16 వ డివిజన్ లో సీసీ రోడ్డు డ్రైనేజీ నిర్మాణ పనుల ప్రారంభోత్సవ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా నిజామబాద్ అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్ సూర్యనారాయణ, నగర మేయర్ నీతుంకిరణ్ పాల్గొని భూమి పూజా చేయడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతు మున్సిపల్ జనరల్ ఫండ్ ద్వారా నగరంలోని కంటేశ్వర్ బ్యాంకు కాలనీలో 10-లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్ నిర్మాణ పనులకు భూమి పూజ చేయడం జరిగిందని మరియు 16వ డివిజన్ లో ఎం కె గార్డెన్ సీసీ రోడ్డు డ్రైనేజీ పనులను ప్రారంభించడం జరిగిందని అన్నారు.. జనరల్ ఫండ్ కింద ప్రతి డివిజన్ కు రూ.10 లక్షలు మంజూరయ్యాయన్నారు, నగర అభివృద్ధికి సుందరికరణకు తగిన నిధులు విడుదల చేయాలనీ ప్రభుత్వాన్ని కోరడం జరిగిందని,గతంలో ఇంచార్జ్ మంత్రి జూపల్లి కృష్ణారావు,ముఖ్యమంత్రి రేవంత్ దృష్టికి కూడా నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలకు సంబందించిన పనులకై స్పెషల్ ఫండ్ 100 కోట్ల నిధులు మంజూరు చేయాలనీ వినతిపత్రాలు ఇవ్వడం జరిగిందన్నారు... రాష్ట్ర ప్రభుత్వం ఆర్థిక సంఘం బకాయిలు చెల్లించని కారణంగా కేంద్ర ప్రభుత్వ నిధులు కూడా ఆగిపోయినాయి అని అన్నారు.... రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే బకాయిలను చెల్లించి నగర అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేయాలనీ డిమాండ్ చేసారు.... నగరంలో డివిజన్ కి మరో 10 లక్షలు అభివృద్ధి కార్యక్రమాలకు విడుదల చేయాలనీ మున్సిపల్ శాఖకు, కమిషనర్ గారికి సూచించారు ఈ కార్యక్రమం లో స్థానిక 20 వ డివిజన్ కార్పొరేటర్ న్యాలం రాజు గారు, మరియు 16 వ డివిజన్ కార్పొరేటర్ పంచారెడ్డి ప్రవళిక గారు,మున్సిపల్ అధికారులు, సిబ్బంది, స్థానిక బీజేపీ నాయకులు కాలనీవాసులు తదితరులు పాల్గొన్నారు.

# షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇళ్ళు దగ్ధం



వెలేరుపాడు (అక్టోబర్ 03 జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా వేలేరుపాడు:మండల కేంద్రంలో నీ కన్నాయిగుట్ట గ్రామంలో గురువారం నాడు షార్ట్ సర్క్యూట్ కారణంగా రెండు ఇళ్ళు కలిపోయినవి.స్థానిక రెవెన్యూ అధికారుల వివరాలకు మేరకు



కన్నాయిగుట్ట గ్రామానికి చెందిన కుంజ ముత్యాలు,మరియు కుంజ సీరామమ్మ అనే ఇద్దరి తాటిఆకుల ఇళ్ళు షార్ట్ సర్క్యూట్ కారణంగా కలిపోయినవి.సంబధిత బాధితులు పొలం పనులకు వెళ్ళడం జరిగింది.ఇంట్లో ఎవ్వరూ లేకపోవడంతో ఎటువంటి ప్రాణ నష్టం జరగలేదు.ఇంట్లో ఉన్న వస్తువులు అన్ని కలిపోయినవి.కలిపోయిన వస్తువుల విలువ లక్ష యాభై వేల రూపాయలు వరకు అని తెలిపారు.

**నాయకుల పరామర్శ..**

కన్నాయిగుట్ట గ్రామంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఇల్లు కలిపోయిన బాధిత కుటుంబాలను జనసేన మండల అధ్యక్షులు గణేశులా ఆదినారాయణ,క్రాంతి కుమార్,మరియు తిరుమలపురం సర్పంచ్,మరియు ఎంపీటీసీ లు పరామర్శించారు.

# కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి శ్రీ శ్రీ హజరత్ క్వాజా సయ్యద్ షా ఆరిపుల్లా మొహమ్మద్ మొహమ్మదుల్ హుస్సేనీ పొన్నూరు రాక.





పొన్నూరు (అక్టోబర్ 03 జనం రిపోర్టర్) : గుంటూరు జిల్లా పొన్నూరు పట్టణానికి గురువారం కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి శ్రీ శ్రీ హజరత్ క్వాజా ఆరి పుల్లా మొహమ్మద్ మొహమ్మదుల్ హుసేని సందర్శించారు. 5వ వార్డు అంజుమన్ షాదిఖానా విచ్చేసి భక్తులకు ఆయన దర్శనమిచ్చి మాట్లాడారు. కడప బాబాను భక్తులు అధిక సంఖ్యలో కలసి ఆశీర్వాదం తీసుకునేందుకు చుట్టూ పక్కల గ్రామాల నుండి భారీగా తరలి వచ్చారు. అనంతరం భక్తులను ఉద్దేశించి ఆయన మాట్లాడుతూ మాట్లాడుతూ ఇస్లాం మతం అత్యంత పవిత్రమైనదని ప్రతీ ఒక్కరూ అల్లా చూపించిన మార్గంలో పయనించాలని చెప్పారు. ప్రతి ముస్లిం క్రమం తప్పకుండా 5 సార్లు నమాజ్ చెయ్యాలని పేర్కొన్నారు. పిల్లలకు ప్రతి ఒక్కరికీ అరబ్బీ భాషను నేర్పించాలని సూచించారు. ప్రతి ఒక్కరూ సంపాదించిన సొమ్ములో దాన, ధర్మాలు, ఆధ్యాత్మిక కార్యకలాపాల్లో వినియోగించాలని పిల్లల్లో కూడా సేవా భావాన్ని ఆచరించే విధంగా చూడాలన్నారు. స్థానిక దర్గా భక్తులు కార్యక్రమాలను పర్యవేక్షించారు.

# శ్రీ శ్రీ జగదంబ అమ్మవారి నీ దర్శించుకున్న ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



జీలుగుమిల్లి (అక్టోబర్ 03 జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండల కేంద్రంలో ఉన్న శ్రీ జగదంబ తల్లి అమ్మవారి ఆలయం వద్ద నేడు పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు జనసేన పార్టీ జిల్లా కార్యదర్శి గడ్డమనుగు రవికుమార్ పాల్గొన్నారు... నేడు దేవీ నవరాత్రుల ఉత్సవ కార్యక్రమాన్ని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు చేతుల మీదుగా ప్రారంభించడం జరిగింది... ఈ కార్యక్రమంలో హిందువుల ప్రధాన



పండుగలలో విజయ దశమి ఒకటి,దేశవ్యాప్తంగా ఈ పండుగను ఎంతో ఘనంగా జరుపుకుంటారని, విజయ దశమి, దసరాగా పిలవబడే ఈ పర్వదినం ముందు తొమ్మిది రాత్రులు దేవిని అత్యంత భక్తిశ్రద్ధలతో పూజిస్తారని ఎమ్మెల్యే చిర్రీ బాలరాజు తెలియజేశారు... ఈ కార్యక్రమంలో జీలుగుమిల్లి మండల కూటమి అధ్యక్షులు,ఆలయ కమిటీ వారు, మండల కూటమి నాయకులు, కార్యకర్తలు ప్రజలు పాల్గొన్నారు...

# మిట్ట నందిమల్లలో సీసీ కెమెరాలు పై ఎస్సై అవగాహన



అమరచింత వనపర్తి జిల్లా (అక్టోబర్ 03 జనం రిపోర్టర్) : సీసీ కెమెరాల ఏర్పాటు ఆవశ్యకతపై అమరచింత ఎస్సై సురేష్ మిట్ట నందిమల్ల గ్రామ ప్రజలకు గురువారం అవగాహన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. గ్రామంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో మాజీ సర్పంచ్ సర్వారెడ్డి తోపాటు గ్రామ ప్రజలతో ఆయన సమావేశమయ్యారు. గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు వల్ల నేరాల నియంత్రణ కు ఎంతో ఉపయోగమన్నారు. ఒక సీసీ కెమెరా 100 మంది పోలీస్ లతో సమానమని ఎస్సై అన్నారు. మండలంలో ని నాగల్ కడుమూరు గ్రామంలో గ్రామ ప్రజలు అందరూ ఐక్యంగా 16 కెమెరాల ఏర్పాటు చేసుకున్నారని గ్రామ ప్రజలతోఅన్నారు. మాజీ సర్పంచ్ సర్వరెడ్డి గ్రామపుర ప్రముఖులు తమ గ్రామంలో కూడా సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకుంటామని ఎస్ఐతో అన్నారు. గ్రామంలో 15 కెమెరాలు ఏర్పాటు చేసుకున్నందుకు సుముఖత వ్యక్తం చేశారు. ప్రతి గ్రామంలో సిసి కెమెరాలు ఏర్పాటు చేసుకోవడం వల్ల నేరాల నియంత్రణ తో పాటు గ్రామంలో ఇక్కడ ఏం జరిగిన సీసీ కెమెరాలు నిక్షిప్తమై ఉంటుందని ఎస్ఐ అన్నారు. గ్రామస్తులు సహకరించడం ఎంతో సంతోషించడానికి విషయం అని ఎస్ఐ సురేష్ అన్నారు.

# ఎన్టిపిసి పట్టణం లో మేడిపల్లి, మల్కాపూర్ లో పలు అభివృద్ధి కార్యక్రమాలు....

## - రామగుండం శాసనసభ్యులు ఎం.ఎస్ రాజ్ ఠాకూర్.....



రామగుండం (అక్టోబర్ 03 జనం రిపోర్టర్) :రామగుండం ఎన్టిపిసి మేడిపల్లి విలేజ్ కమ్యూనిటీ హాల్ 35 లక్షలతో ప్రారంభోత్సవం, సిసి రోడ్ 17 లక్షలతో, ఆరో ప్లాంట్ పది లక్షలతో టాయిలెట్స్ నాలుగు లక్షలతో, ఓపెన్ జిమ్ విత్ పార్క్ 15 లక్షలతో స్కూల్ రెన్యూవేషన్ 8 లక్షలతో శంకుస్థాపన చేయడం జరిగింది. సింగరేణి రెవిడేషన్ ప్లాన్ నేచురల్ కమ్యూనిటీ అగ్రిమెంటేషన్ ప్లాన్ ఎన్విరాన్మెంట్ నాలుగు కోట్ల నిధుల నుండి సీసీ రోడ్డు కోసం 50 లక్షలు,అర్ ఓ ప్లాంట్ 10 లక్షలు,బయో టాయిలెట్స్ 4 లక్షలు, మల్కాపూర్ విలేజ్ 375 పొడవు గల సిసి రోడ్ 17.5 లక్షలు,అర్ ఓ ప్లాంట్ 10 లక్షలు, టాయిలెట్స్ 4 లక్షలు,ఓపెన్ జిమ్, పార్క్ 15.6 లక్షలతో రెవినేషన్స్ స్కూల్ 8.0 లక్షలతో, అదేవిధంగా మేడిపల్లి విలేజ్ కమ్యూనిటీ హాల్ 35 లక్షలతొలిప్రారంభోత్సవ కార్యక్రమం, సిసి రోడ్ 17.5 లక్షలతో అర్ ఓ ప్లాంట్ 10 లక్షలతో, టాయిలెట్స్ నాలుగు లక్షలతో, ఓపెన్ జిమ్, పార్క్ 15.6 లక్షలతో స్కూల్ రెన్యువేషన్ 8.0 లక్షలతో శంకుస్థాపన చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఎం.ఎస్ రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ ,రామగుండం పరిశ్రామిక ప్రాంతంలో 800 మెగావాట్ల విద్యుత్ పవర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయడం వలన రామగుండంలో ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని ,అలాగే ప్లాంట్ నిర్వహణకు కావాల్సిన అన్ని రకాల సౌకర్యాలు మూడింటి సామాగ్రి అన్ని రామగుండం పరిసర ప్రాంతంలో అందుబాటులో ఉన్నాయని, అటు నీరుగాని ఇటు బొగ్గు గాని రాబోయే వంద సంవత్సరాల వరకు అందుబాటులో పుష్కలమైన వనరులు ఉంటాయని, గత పాలకుల నిర్లక్ష్యం వల్ల ప్లాంటు ఏర్పాటు నిర్లక్ష్యానికి గురైంది ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు. గత పాలకులు రామగుండం నియోజకవర్గానికి బొందల గడ్డగా మార్చారు అందుకే టిఆర్ఎస్ పార్టీ నో ప్రజలు బొంద పెట్టడం జరిగిందనీ ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ అన్నారు. బి.ఆర్.యెస్ ప్రభుత్వం ఖజానా అంత గుల్ల చేసిన ఇబ్బంది పడకుండా ప్రజా పాలనలో ప్రజలకు న్యాయం జరుగుతుంది ఎవరు కూడా అధైర్యపడదు ,ధైర్యంగా ఉండండి ప్రజా ప్రభుత్వం మీ ప్రభుత్వం మన అందరి ప్రభుత్వం ఎమ్మెల్యే రాజ్ ఠాగూర్ అన్నారు ప్రజలకు ఇచ్చిన హామీ మేరకు 6 గ్యారెంటీ లను ఒక్కక్కటిగా అమలు పరుస్తూ, ప్రజలకు అండగా ఉంటున్నది కాంగ్రెస్ ప్రభుత్వం ,ఇచ్చిన గ్యారెంటీ ప్రకారం గా మహిళ సోదరి మణులకు ఉచితంగా బస్ సౌకర్యం కల్పించడం జరిగింది ప్రతి ఇంటికి ఉచితంగా 200 లోపు విద్యుత్ అందివ్వడం జరుగుతుంది. 500 లకే గ్యాస్ ఇవ్వడం జరుగుతుంది. 2 లక్షల వరకు రుణమాఫీ చేయడం జరిగింది. ఇలా ఇచ్చిన ప్రతి హామీని అర్హులైన ప్రతి ఒక్కరికి ఇవ్వడానికి కాంగ్రెస్ ప్రభుత్వం , సిద్ధంగా ఉన్న విషయాన్ని మీరూ గమనించాల్సిన అవసరం ఉంది. రైతులకు రుణమాఫీ జరగలేదు అని ఆందోళన చెందుతున్నా రైతులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం ఉంటుందని భరోసా ఇవ్వడం జరిగింది, మీరు ఎవ్వరూ ఆందోళన చెందకండి టెక్నికల్ సమస్య వలన, అదేవిధంగా కొన్ని బ్యాంక్ లో చిన్న చిన్న లోపల వలన రుణమాఫీ కాలేదు అలాంటి వారికి రుణమాఫీ చేయాలని, నేను స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టి కి తీసుకెళ్లడం జరిగింది. ముఖ్యమంత్రి వెంటనే స్పందించి బాంక్ అధికారులకు ఆదేశాలు సైతం ఇవ్వడం జరిగింది. ఈ ప్రాంతం అభివృద్ధి కోసం రైతులకు, ప్రజలకు ఎలాంటి అవసరం ఉన్న అభివృద్ధి కోసం నా దగ్గరకు వచ్చి ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేయడంలో మీరు అందరు కలిసి కట్టుగా పని చేయాలని సూచనలు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి ఆర్జీవన్ జిఎం లలిత్ కుమార్, సంబంధిత అధికారులు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ,మాజీ కార్పొరేటర్లు,, కార్పొరేటర్లు, వివిధ విభాగాల అధ్యక్షులు, ప్రజలు పాల్గొన్నారు.

# దడువాయి యూనియన్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారం,

**దడవాయుల సంక్షేమానికి కృషి - రఫీక్ ఖాన్ ఐఎన్టీయూసీ రాష్ట్ర ఉపాధ్యక్షులు**



నిజామాబాద్ జిల్లా (అక్టోబర్ 03 జనం రిపోర్టర్) : నిజామాబాద్ వ్యవసాయ మార్కెట్ యార్డ్ శ్రద్ధానంద్ గంజ్ లో గల దడువాయి యూనియన్ కార్యాలయంలో నూతనంగా ఎన్నికైన కార్యవర్గం చేత ఐ ఎన్ టి యు సి జిల్లా నాయకులు మల్యాల గోవర్ధన్ ప్రమాణం చేయించారు, గౌరవ సలహాదారులుగా మల్యాల గోవర్ధన్, ఎల్ అశోక్ అధ్యక్షులుగా ఎన్ శ్రీనివాస్ గౌడ్ ప్రధాన కార్యదర్శిగా ఆర్ రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా డి ప్రవీణ్ కోశాధికారిగా ఎస్ ఉమేష్ మరియు కార్యవర్గ సభ్యుల చేత ప్రమాణం చేయించారు, ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఐఎన్టియుసి రాష్ట్ర ఉపాధ్యక్షులు రఫీక్ ఖాన్ మాట్లాడుతూ ఐఎన్టీయూసీ అనుబంధంగా దడవాయి యూనియన్ నూతన కార్యవర్గం ప్రమాణం చేయడం పట్ల అభినందనలు తెలియజేశారు, గత పాలకవర్గాలు మార్కెట్ యార్డు వ్యవస్థను నిర్వీర్యం చేసే చర్యలకు పాల్పడం వల్ల దడువాయి కార్మికులకు మార్కెట్ యార్డ్ పై ఆధారపడిన కార్మికులకు ఉపాధి కరవైపోయిందని అన్నారు, దడువాయి కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి కృషి చేస్తామని తెలియజేశారు, ఐ ఎన్ టి యు సి జిల్లా నాయకులు మల్యాల గోవర్ధన్ మాట్లాడుతూ ఐకెపి సెంటర్ల నిర్వహణలో దడ్వాయి కార్మికులకు మార్కెట్ యార్డు ద్వారానే డబ్బులు చెల్లించే విధంగా కృషి చేయాలని, దడువై కార్మికులను స్కిల్ లేబర్లుగా గుర్తించి కనీస వేతనాలను అమలు చేయాలని, పిఎఫ్ ఈఎస్ఐ ప్రమాద బీమా సౌకర్యాలను కల్పించాలని, ప్రభుత్వ సంక్షేమ పథకాలలో దడువాయులకు ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. నిజామాబాద్ జిల్లాకు చెందిన మహేష్ కుమార్ గౌడ్ గారు పిసిసి రాష్ట్ర అధ్యక్షులుగా ఎన్నికై నిజామాబాద్ వస్తున్న సందర్భంగా నాలుగవ తేదీన జరిగే బహిరంగ సభలో మార్కెట్ యార్డు నుండి పెద్ద ఎత్తున కార్మికులు హాజరై స్వాగతం పలకాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుమస్తా సంఘం నాయకులు సత్యనారాయణ బాల ఆంజనేయులు, హమాలి యూనియన్ నాయకులు పరశురాం శ్రీహరి, దడువా యూనియన్ సలహాదారులు కే రాజేంద్రప్రసాద్ ఎం స్వామి జివి పవన్ కార్యవర్గ సభ్యులు బసప్ప, పూజారి కృష్ణ, బందారి రాజు, ఆనంద్, శివప్రసాద్, గిల్ల సాయిలు, కొక్కు మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వదేశీన స్వీకరించండి దేశాన్ని రక్షించండి



ఆమదాలవలస (అక్టోబర్ 03 జనం రిపోర్టర్) : ఆమదాలవలస మండలం వంజంగి గ్రామంలో ఐ ఎం సి ఆయిర్వేదిక్ మందులు ఏజెన్సీ కింతలి.సురేష్ తీసుకోవడం జరిగింది. వంజంగి గ్రామంలో ఆయిర్వేద మెడికల్ క్యాంపు లో ముఖ్య అతిథులుగా వైసిపి జడ్పీటీసీ బెండి.గోవింద రావు మరియు ఎంపీటీసీ తాండ్ర.లక్ష్మి ,సర్పంచ్ బెండి.రామ్ పాల్గొన్నారు. అలాగే ఆయిర్వేదిక్ మందులు గురించి వచ్చిన ఐ ఎం సి ప్రాజెక్టు సంబంధించిన డాక్టర్స్ ఎం.రామ్మోహన్, జి. నారాయణరావు, యు. అప్పలనాయుడు, పి. రమణయ్య వంజంగి గ్రామంలో క్యాంపు నిర్వహించి ఆయిర్వేదిక్ మందులు గురించి వ్యాధులకు సంబంధించిన అన్ని రకాల ఆయిర్వేదిక్ మందులు తెచ్చి ప్రజలకి వివరించారు. కార్యక్రమంలోగ్రామ పెద్దలు కింతలి. వెంకటరమణ,పైడి. హరినాథరావు, బెండి.వరహా నరసింహులు, పైడి.రమణ డాక్టర్,ఎంద. దొంకారావు,సువ్వారి.రాజు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఆలంపల్లి శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం నందు దసరా ఉత్సవాలు ప్రారంభం..!!



వికారాబాద్ జిల్లా ప్రతినిధి (అక్టోబర్ 03 జనం రిపోర్టర్) : వికారాబాద్.జిల్లా కేంద్రంలోని శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం అనంతగిరి దేవాలయం యొక్క ఉపాలయం ఆలంపల్లి శ్రీ అనంత పద్మనాభ స్వామి దేవాలయం నందు ఈ రోజు నుండి దసరా ఉత్సవాలు ప్రారంభించడం జరిగింది..ఆలయ ధర్మకర్త ఎన్ వావ్ పద్మనాభం చే ఈ రోజు సాయంత్రం ధ్వజారోహణం పూజ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని ఆలయ, టి నరేందర్ తెలిపారు.

# అల్లం చర్ల రాజుపాలెం గ్రామంలో సర్వేనెంబర్ 70లో ప్రభుత్వ భూమి పరిశీలించిన ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



టి నరసాపురం (అక్టోబర్ 03 జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా టీ .నర్సాపురం మండలం అల్లం చర్ల రాజుపాలెం గ్రామంలో సర్వే నెంబర్ 70 లోని ప్రభుత్వ భూమిని పరిశీలించడం జరిగింది.. ముఖ్యంగా 2005 సంవత్సరం నుండి విత్తన క్షేత్రం కు సంబంధించిన ప్రభుత్వ భూమిని తమకు స్వాధీనం చేయాలని వ్యవసాయ శాఖ అధికారులు ఇటీవల పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు ని కలిసి తెలపడం జరిగింది... అందులోని భాగంగా వ్యవసాయ శాఖ అధికారులతో మరియు స్థానిక కూటమి నాయకులతో కలిసి భూమిని పరిశీలించడం జరిగింది.. ఈ కార్యక్రమంలో త్వరలోనే రెవెన్యూ మరియు వ్యవసాయ శాఖ అధికారులు కలిసి జాయింట్ సర్వే జరిపించి ప్రభుత్వానికి సంబంధించిన 40 ఎకరాల భూమిని వ్యవసాయ శాఖ అధికారులకు అప్పగిస్తామని తెలిపారు... అలాగే అప్పట్లో సుమారు 105 మంది పేదలకు డి ఫామ్ పట్టాలు ఇచ్చి ఉన్నారు, ఆ భూములను సర్వే సబ్ డివిజన్ చేయించి భూమిలేని పేదలకు భూమి ఇచ్చే విధంగా చర్యలు చేపడతానని తెలియజేశారు.. ప్రజల సమక్షంలోనే జిల్లా అధికారులతో ఈ సమస్య పరిష్కారం కోసం త్వరగా చర్యలు చేపట్టాలని ఉన్నత అధికారులను ఆదేశించారు..

# అర్ధాంతరంగా నిలిచిపోయిన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులు



అమరచింత (వనపర్తి జిల్లా) (అక్టోబర్ 03 జనం రిపోర్టర్) : అమరచింత మునిసిపాలిటీ కేంద్రంలోని దుబాయ్ కుంటలో గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెండు కోట్ల రూపాయల వ్యయంతో ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను చేపట్టింది. పిల్లర్ల వరకు కొనసాగిన నిర్మాణ పనులు గత ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఓడిపోవడంతో అర్ధాంతరంగా నిలిచిపోయింది. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 9 నెలలైనా అర్ధాంతరంగా నిలిచిపోయిన నిర్మాణ పనులు ఇప్పటికీ మొదలు కాలేదు. ఇంటిగ్రేటెడ్ నిర్మాణ పనుల్లో జాప్యం పై పట్టణ ప్రజలు అసహన వ్యక్తం. పిల్లర్ల మధ్య ముళ్ళ కంచె పిచ్చి మొక్కలు మొలిచి కళావిహీనంగా తయారైంది. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి ఇంటిగ్రేటెడ్ మార్కెట్ నిర్మాణ పనులను తొందరగా పూర్తి చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

# బడుగు, బలహీనులను పీల్చుకుతిన్న జగన్ రెడ్డి

**-నాసిరకం మద్యంతో ఆడబిడ్డల తాళిబోట్లు తెంచాడు**

**-ఉచిత ఇసుకను రద్దు చేసి కార్మికుల ఆకలి చావులకు కారణమయ్యాడు**

**-మంత్రి అనగాని సత్యప్రసాద్**



రేపల్లె (అక్టోబర్ 03 జనం రిపోర్టర్) : తన ఐదేళ్ల అరాచక పాలనలో జగన్ రెడ్డి బడుగు, బలహీన వర్గాలను పీల్చుకుతిన్నారని రాష్ట్ర రెవిన్యూ, రిజిస్ట్రేషన్ అండ్ స్టాంప్స్ శాఖా మంత్రి అనగాని సత్యప్రసాద్ పేర్కొన్నారు. గురువారం మంత్రి అనగానే సత్య ప్రసాద్ విడుదల చేసిన ప్రెస్ నోట్ ను స్థానిక క్యాంపు కార్యాలయం నుండి టిడిపి సీనియర్ నాయకుడు మంత్రి సోదరుడు అనగాని శివప్రసాద్ విడుదల చేశారు ఈ సందర్భంగా జగన్ రెడ్డి తానిచ్చిన హామీల్లో 12 శాతం మాత్రమే అమలు చేశారని, బలహీనవర్గాలకు అప్పటికే అమలవుతున్న 150 పథకాలను రద్దు చేశారని చెప్పారు. ప్రశ్నించిన ప్రతి పౌరుడిపైన అక్రమ కేసులు పెట్టి, దాడులు చేసి వేధించిన జగన్ రెడ్డి... ఇప్పుడు చిలక పలుకులు పలికితే... నమ్మేందుకు ఎవరూ సిద్దంగా లేరన్నారు. ఉచిత ఇసుకను రద్దు చేసి భవన నిర్మాణ రంగాన్ని నిర్వీర్యం చేసిన జగన్ రెడ్డి ఆ రంగంలో పని చేసే కార్మికుల ఆకలి చావులకు కారణమయ్యారని అన్నారు. నాసిరకం మద్యం త్రాగించి వేల మంది ఆడపడుచుల తాళిబొట్లను త్రెంచిన జగన్ రెడ్డి ఇప్పుడు మద్య నియంత్రణ గురించి మాట్లాడం హాస్యాస్పదంగా ఉందన్నారు. జగన్ రెడ్డి చెప్పినట్లుగానే తన అరాచక ప్రభుత్వానికి, ప్రస్తుత ఎన్డీయే కూటమి ప్రజాస్వామ్య ప్రభుత్వానికి తేడాను ప్రజలను స్పష్టంగా గమనిస్తున్నారని అన్నారు. కూటమి ప్రభుత్వం వచ్చి రాగానే ఐదు హామీలను నేరవేర్చిందని, జగన్ రెడ్డి 13 లక్షల కోట్ల రూపాయల అప్పులను ఇచ్చినప్పటికీ వీలైనంత త్వరగా ఇచ్చిన వాగ్దాలన్నింటీనీ అమలు చేస్తామని అన్నారు. పెన్షన్ను నాలుగు వేలకు పెంచడం తోపాటు ఒకటో తేదీనే ఇస్తుండడంతో అవ్వాతాతలందూ చంద్రబాబే తమ పెద్ద కొడుకని ఆనందంలో ఉన్నారన్నారు. అధికారం కోల్పోయిన తర్వాత జగన్ పిచ్చిపట్టినట్లుగా వ్యవహరిస్తున్నారని, అందుకనే అప్పుడే ఎన్నికల గురించి మాట్లాడుతున్నారని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.

# రేపల్లె నుండి బిహెచ్ ఈయల్ కు సూపర్ లగ్జరీ బస్సు

రేపల్లె (అక్టోబర్ 03 జనం రిపోర్టర్) : రేపల్లె పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు నూతనంగా ఆర్టిసి సూపర్ లగ్జరీ బస్సును ప్రారంభిస్తున్నట్లు ఆర్టీసీ డిపో మేనేజర్ గురువారం తెలియజేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన రాష్ట్రమంత్రి అనగాని సత్య ప్రసాద్ సహకారముతో రేపల్లె నుండి హైదరాబాదు బీహెచ్ఈఎల్ (వయా- నగరం, చెరుకుపల్లి,తెనాలి, విజయవాడ) కు మరొక కొత్తగా సూపర్ లగ్జరీ సర్వీసు 04-10-2024 నాడు ప్రారంభించడం జరుగుతుందన్నారు. రేపల్లె మరియు పరిసర ప్రాంత ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకుని ఆర్టీసీని ఆదరించవలసిందిగా కోరుచున్నాము. సమయము : రాత్రి 7:30 గంటలకు రేపల్లెలో మరియు రాత్రి 8:15 గంటలకు బీహెచ్ఈఎల్ లో బయలుదేరుతుందన్నారు ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు

# త్వరలో ఆశ వర్కర్ లక్ష్మి మంగ ను విధుల్లోకి తీసుకుంటాం ఎమ్మెల్యే చిర్రి బాలరాజు



టి. నరసాపురం (అక్టోబర్ 03 జనం రిపోర్టర్) : ఏలూరు జిల్లా టీ నర్సాపురం మండలం లో ఆశ వర్కర్ ను విధుల్లోకి తీసుకోవాలంటూ జరుగుతున్న ఆందోళనలో భాగంగా స్థానిక ఎమ్మెల్యే చిర్రి బాలరాజు తో పాటు స్థానిక టిడిపి జనసేన నాయకులు సంఘీభావం తెలియజేశారు... ఈ కార్యక్రమంలో ఆశ వర్కర్ లక్ష్మీ మంగను అసత్య కారణాలతో విధుల్లో నుంచి బహిష్కరించారని ఎమ్మెల్యే కి తెలియజేశారు... నాగబాబు పై వివరణ చేపట్టి సరైన చర్యలు తీసుకుంటామని తెలియజేశారు... లక్ష్మీ మంగను విధుల్లోకి తీసుకుంటామని పోలవరం శాసనసభ్యులు చిర్రి బాలరాజు తెలపడం జరిగింది... ఈ కార్యక్రమంలో కూటమి మండల అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పాల్గొన్నారు...

# దసరా శరన్నవరాత్రులు ప్రారంభం

రేపల్లె (అక్టోబర్ 03 జనం రిపోర్టర్) : దేవీ శరన్నవరాత్రులు సందర్భంగా. గురువారం రేపల్లె గ్రామదేవత శ్రీ శ్రీ శ్రీ బూరగాలమ్మ తల్లి అమ్మవారి... మొదటి రోజు. శ్రీ బాలా త్రిపుర సుందరీ దేవీ అలంకరణ లో దర్శనమిచ్చారు. అలాగే పట్టణంలోని శ్రీ స్వయంభు రామలింగేశ్వర స్వామి దేవాలయం శ్రీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి దేవాలయం ఇసుకపల్లిలోని శివాలయం మున్సిపల్ కార్యాలయం పక్కన ఉన్న ఆంజనేయ స్వామి దేవాలయం ఆవరణలలో ఏర్పాటుచేసిన అమ్మవారికి శరన్నవరాత్రుల సందర్భంగా శ్రీ బాల త్రిపుర సుందరి అలంకరణ చేశారు భక్తులు శరన్నవరాత్రులు మొదటి రోజు అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు ఈ సందర్భంగా అర్చకులు మాట్లాడుతూ శరన్నవరాత్రులు లో ఒక్కొక్క రోజు ఒక్కో అలంకరణతో అమ్మవారిని అలంకరించడం జరుగుతుందని తెలియజేశారు

# పశ్చిమాసియా చిచ్చుకు బాధ్యులెవరు?

లెబనాన్‌పై దాడి, హెజ్బొల్లా అధినేత సయ్యద్ హసన్ నస్రల్లా హత్యకు ప్రతీకారంగా ఇజ్రాయెల్‌పై వందలాది మిస్సైళ్లతో ఇరాన్ విరుచుకు పడింది. వాటిలో అనేకాన్ని ఇజ్రాయెల్ కూల్చివేయగలిగిందిగానీ వాళ్ల నగరాలు, సైనిక స్థావరాలు ధ్వంసమయ్యాయి. దీనికి ప్రతీకారం తీర్చుకుంటామని ప్రకటించింది. ఇదే కొనసాగితే దారుణ విధ్వంసం తప్పదు. ఇప్పటికైనా దౌత్య యత్నాలు సాగుతాయా అన్నది ప్రశ్న. యూదులకు ఒక దేశం ఉండాలన్న సూత్రంతో పాలస్తీనాను రెండుగా విభజించటం ఒక చారిత్రక విషాదమనుకుని అంగీకరించినా, కనీసం రెండు స్వతంత్ర దేశాల సూత్రానికి ఇజ్రాయెల్‌తో పాటు అమెరికా కట్టుబడి ఉంటే సమస్య కాలక్రమంలో సమసిపోయేది. అట్లా జరగకపోవటం వల్లనే పరిస్థితి ఇంతవరకు వచ్చింది. ఇరాన్ ఈ నెల ఒకటవ తేదీ రాత్రి ఇజ్రాయెల్‌పై వందలాది మిస్సైళ్లతో దాడి చేసింది. అవి అగ్ని బాణాల వలె ఇజ్రాయెల్ పైకి దూసుకుపోయి కురుస్తుండటం ఆ రోజు రాత్రి ఆకాశంలో కనిపించి ప్రపంచమంతా ఊపిరి బిగ బట్టింది. ఇక రానున్న రోజులలో ఏమి కావచ్చునన్నది అందరి ఆందో ళన, భయం. ఇందుకు దోహదం చేసిన పరిణామాలు గత కొద్ది రోజులలో చోటు చేసుకున్నాయి. హెజ్బొల్లా అధినేత సయ్యద్ హసన్ నస్రల్లాను ఇజ్రాయెల్ హత్య చేసింది. లెబనాన్‌పై దాడులు ప్రారంభించింది. అమెరికా, ఇంగ్లండ్, ఫ్రాన్స్ యుద్ధ నౌకలు మధ్యధరా సముద్రంలోకి ప్రవేశించి ఇజ్రాయెల్‌కు మద్దతుగా నిలిచాయి. ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహూ మంగళవారం నాడు ఒక వీడియో విడుదల చేస్తూ నేరుగా ఇరాన్‌ను ఉద్దేశించి రెండు కీలకమైన మాటలు అన్నారు. మొత్తం పశ్చిమాసియాలో ఏ ప్రాంతం కూడా తమ బలానికి అతీతమైన నది కాదన్నది మొదటిది. ఇరానియన్ నాయకుల వల్లనే అక్కడి ప్రజలు పేదరికానికి, ఇతర సమస్యలకు గురవుతున్నారనీ, వారు లేకుంటే ఇరాన్ బాగా అభివృద్ధి చెందుతుందనీ, వారికి తమ నాయ కుల సమస్య త్వరలో తీరిపోతుందన్నదీ రెండవది. హెజ్బొల్లా అధినేత హత్య నేపథ్యంలో ఇటువంటి హెచ్చరికలతో ఇరాన్ అగ్ర నాయకుడు అయతొల్లా అలీ ఖమేనీని వెంటనే తాము సురక్షితమనుకునే రహస్య స్థావరానికి తరలించారు. త్వరత్వరగా చోటు చేసుకున్న ఈ పరిణామాల నేపథ్యంలో మంగళవారం రాత్రి ఇజ్రాయెల్‌పై ఇరాన్ దాడి జరిపింది. ఇరాన్ వందలాది మిస్సైళ్లలో అనేకాన్ని ఇజ్రాయెల్‌తో అమెరికా నౌకా దళాలు కూల్చివేశాయి గానీ, మరెన్నో ఇజ్రాయెలీ నగరాలను, సైనిక స్థావరా లను ధ్వంసం చేశాయి కూడా. ఇది ఇంతటితో ఆగుతుందా, లేక యుద్ధం పెచ్చరిల్లుతుందా అనే ప్రశ్నకు సమాధానం ప్రధానంగా ఇజ్రాయెల్ చర్యలపై ఆధారపడి ఉంటుంది. ఇరాన్ విదేశాంగ మంత్రి అబ్బాస్ అరాక్చీ మాత్రం మంగళవారం రాత్రే ఒక ప్రకటన చేస్తూ, తమవైపు చర్యలు ప్రస్తుతానికి ఇంతటితో ఆపుతున్నామనీ, ఇజ్రాయెల్ వైఖరిని బట్టి తదుపరి చర్యలుంటాయనీ అన్నారు. మరొకవైపు ఇజ్రా యెల్ ప్రధాని, సైన్యాధిపతి తాము ప్రతీకారం తీర్చుకొనగల మన్నారు. లోగడ హమాస్ నాయకుడు ఇస్మాయెల్ హానియేను తమ దేశంలోనే హత్య చేసినందుకు, అదే విధంగా తమ అగ్రశ్రేణి సైనిక బ్రిగేడియర్ జనరల్ అబ్బాస్ నిల్ఫరోషాన్‌ను హత్య చేసినందుకు ప్రతీకారంగా కూడా ఇజ్రాయెల్‌పై ఇరాన్ మిసైళ్లతో దాడి జరిపి, అది తమ హెచ్చరిక అని ప్రకటించింది. అపుడు కూడా ఇజ్రాయెల్ ప్రతీ కార ప్రకటనలు చేసింది. కానీ బయటి రాజ్యాలు ఇజ్రాయెల్ వైపు కొన్ని, ఇరాన్ వైపు కొన్ని దౌత్య యత్నాలు చేయటంతో అది అంత టితో నిలిచిపోయింది. ఇపుడు తిరిగి అటువంటి స్థితే తలెత్తుతున్నది. అయితే ఈసారి కూడా దౌత్య యత్నాలు సాగుతాయా లేక పరిస్థితి విషమిస్తుందా అన్నది ప్రశ్న. గతానికి, ఇప్పటికి కొన్ని తేడాలు ఉన్నాయన్నది గమనించవలసిన విషయం. పోయినసారివలె గాక ఇపుడు లెబనాన్‌పై ఇజ్రాయెల్ యుద్ధం మొదలుపెట్టింది. ఇరాన్ అధినేతలను హత్య చేయగలమనే నర్మగర్భమైన హెచ్చరికలు చేసింది. పశ్చిమ దేశాల నౌకా బలాలు మధ్యధరాలో ప్రవేశించటమేగాక, ఇరాన్ మిస్సైళ్లను ఎదుర్కొనే రూపంలో ప్రత్యక్షంగా యుద్ధంలో పాల్గొ న్నాయి. అమెరికా అధ్యక్షుడు బైడెన్ ఇజ్రాయెల్‌కు పూర్తి మద్దతును మరొకమారు ప్రకటించారు. ఇవీ తేడాలు. కనుక, రానున్న రోజులలో ఏమైనా జరగవచ్చు. లేదా జరగక పోవచ్చు. అన్ని వివాదాలకు, ఘర్షణలకు, యుద్ధాలకు కారణమైన పాలస్తీనా సమస్య పరిష్కారం కానిదే ఏదీ ఆగబోదన్నది మౌలిక విషయం. ప్రస్తుత పరిస్థితికి సంబంధించి కొన్ని ముఖ్యమైన విషయా లున్నాయి. మొదటిది-గాజాపై ఇజ్రాయెల్ యుద్ధం. హమాస్ దళాలు గత అక్టోబర్‌లో తమ భూభాగంపై దాడి జరిపి సుమారు 1,200 మంది పౌరులను హత్య చేశారన్న దాన్ని సాకుగా చేసుకుని ఇప్పటికే ఇజ్రాయెల్ 42,000 మంది పాలస్తీనియన్లను గాజాలో చంపివేసింది. గాజాకు సంబంధించి మరొక స్థాయిలో ఇజ్రాయెల్ చెప్తున్నది, అక్కడ తమ సైనిక నియంత్రణ ఇక శాశ్వతంగా ఉంటుంది. పాలస్తీనియన్లే పాలించినా పర్యవేక్షణ తమదవుతుంది. ఐక్యరాజ్య సమితి సైతం వ్యతిరేకిస్తున్నా, అసలు వెస్ట్ బ్యాంక్ మొత్తంగా ఇజ్రాయెల్‌లో భాగమే, తమదే అనటం రెండవది! పాలస్తీనియన్లకు మద్దతుగా హెజ్బొల్లాతో పాటు, యెమెన్‌లోని హౌతీలు, ఇరాక్ తదితర దేశాల మిలిటెంట్లు ఎన్ని నష్టాలనైనా ఎదుర్కొంటూ నిలవడమన్నది మూడవ ముఖ్యమైన విషయం. లెబనాన్‌పై ఇజ్రాయెల్ యుద్ధం నాల్గవ ముఖ్య విషయం. ఇక చివరిది ఇరాన్. వారి సైనిక బలం సంఖ్య రీత్యా ఇజ్రాయెల్‌ను మించినదే అయినా, వైమానిక బలం, సాంకేతిక శక్తి అందుకు సాటిరావు. పైగా, ఉక్రెయిన్‌లో వలెనే ఇక్కడ కూడా మొత్తం అమెరికా కూటమి తమ ఆయుధ శక్తి, ధన బలంతో ఇజ్రాయెల్‌కు మద్దతుగా



నిలిచింది. రెండు దేశాల మధ్య భూతల యుద్ధం జరిగితే ఇరాన్‌ది పైచేయి కావచ్చునేమోగానీ, మధ్యలో సిరియా, జోర్డాన్, ఇరాక్ భూభాగాలు ఉన్నందున అది వీలయ్యేది కాదు. అందువల్ల క్షిపణులు, యుద్ధ విమానాలపై ఆధారపడాలి. అంతమాత్రాన ఇజ్రాయెల్ గెలిచి తీరుతుందని కాదు. ఫలితం ఎట్లున్నా... ఇరాన్‌తో పాటు పాలస్తీనియన్లు, హెజ్బొల్లా, హౌతీలు, లెబనాన్‌తో పాటు ఇరాకీ మిలిటెంట్లు ఒకేసారి విరుచుకుపడితే ఇజ్రాయెల్‌కు తీవ్ర నష్టాలు తప్పవు. పైగా, ఇజ్రాయెల్‌కు, అమెరికాకు వ్యతిరేకంగా యుద్ధాలు జరిగినప్పుడల్లా ప్రపంచమంతటి నుంచి ముస్లిం యువకులు వేలాదిగా వెళ్లి పాల్గొనటాన్ని చూశాము. దీనంతటి పర్యవసానం యుద్ధం పూర్తి స్థాయికి పరిణమించటం. అట్లా జరగకుండా ఉండాలంటే ఏకైక మార్గం దౌత్య యత్నాలు! అయితే, అమెరికా కూటమి బాహాటంగా ఇజ్రాయెల్‌తో నిలవటం, గాజా యుద్ధాన్ని ఆపించక పోవటమేగాక ఐక్యరాజ్యసమితిని, ప్రపంచాభిప్రాయాన్ని తోసిరాజంటోంది. పశ్చిమాసియాలో ఇజ్రాయెల్‌తో ముడిపడి వారి సామ్రాజ్యవాద ప్రయోజనాలు అటువంటివి. సుమారు 120 సంవత్సరాల క్రితం మొదలై, 80 ఏళ్ల నుంచి క్రమంగా జటిలంగా మారుతూ, మరొక 20 ఏళ్లకు కొరకరానికొయ్య అయిపోయిన ఈ సమస్యకు మొట్టమొదటి నుంచి కూడా ఏకైక కారణం వారి ప్రయోజనాలే. 1948కి ముందు అసలు లేనే లేని ఇజ్రాయెల్ సృష్టిని, యూదులకు ఒక దేశం ఉండాలన్న సూత్రంతో ఆమోదించి పాలస్తీనాను రెండుగా విభజించటం ఒక చారిత్రక విషాద మనుకుని అంగీకరించినా, కనీసం రెండు స్వతంత్ర దేశాల సూత్రానికి ఇజ్రాయెల్‌తో పాటు అమెరికా కట్టుబడి ఉంటే సమస్య కాలక్రమంలో సమసిపోయేది. అట్లా జరగకపోవటం వల్లనే పరిస్థితి ఇంతవరకు వచ్చింది. పశ్చిమం చిచ్చును సృష్టించింది. దీన్ని ఇన్ని దశాబ్దాలుగా సాగిస్తున్నది వారు మాత్రమేనని మరొకసారి చెప్పనక్కర లేదు. ముఖ్యంగా గాజా మారణహోమం నుంచి మొదలుకొని జరుగుతున్నదేమిటో ఇజ్రా యెల్, అమెరికాలు గుర్తించక తప్పదు. వారు తమ ఆయుధ బలంతో పైచేయి సాధిస్తుండవచ్చుగాక. కానీ, ప్రపంచం దృష్టిలోనే గాక అంత ర్జాతీయ సంస్థల ఎదుట గతంలో ఎన్నడూ లేనంతగా ఏకాకు లయ్యారు. వియత్నాం యుద్ధం తర్వాత అంతటి వ్యతిరేకతను, ఏహ్యతను తిరిగి 50 ఏళ్ల తర్వాత చూస్తున్నాము. అపుడు జరిగిన అమెరికా క్యాంపస్ ప్రదర్శనలు మళ్లీ ఇప్పుడు కనిపిస్తున్నాయి. దీనంతటి నుంచి ఇజ్రాయెల్, అమెరికాలు పాఠాలు నేర్చుకుంటే వారికే మంచిది. చరిత్రలో అనేక సామ్రాజ్యాలు బలంతో విర్రవీగి నేల కూలాయి. అమెరికా సైతం నెమ్మదిగా అదే దిశలో పయనిస్తున్నదని పలువురు పాశ్చాత్య మేధావులే హెచ్చరిస్తున్నారు

## ముస్సిపల్ డి ఈ గా ఓలేటి మధుసూదన్ రావు బాధ్యతలు స్వీకరణ



రేపల్లె **(అక్టోబర్ 03 జనం రిపోర్టర్) :** రేపల్లె పట్టణ మున్సిపల్ కార్యాలయంలో రెగ్యులర్ డిఈ గా ఓలేటి మధుసూదన్ రావు గురువారం బాధ్యతలు స్వీకరించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబంధనల ప్రకారం ప్రజలకు అవసరమైన పనులను సక్రమంగా నిర్వహించేందుకు కృషి చేస్తానన్నారు పట్టణ అభివృద్ధి తన ధ్యేయంగ పనిచేస్తామన్నారు

## 03 ఆర్ పి ఎల్ 01 అనగాని శివ ప్రసాద్ కు చెక్కును అందిస్తున్న దాతలు దేవినేని హర్షవర్ధన్

### అన్నకాంటీన్ నిర్వహణకు దాతల సాయం



రేపల్లె **(అక్టోబర్ 03 జనం రిపోర్టర్) :** పేదల ఆకలి తీర్చేందుకు ప్రభుత్వం ఏర్పాటు చేసిన అన్నా క్యాంటీన్ నిర్వహణకు దాతలు అందిస్తున్న సాయం అభినందనీయమని రెవిన్యూ శాఖ మంత్రి సోదరులు అనగాని శివప్రసాద్ అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో దివంగత మున్సిపల్ చైర్ పర్సన్ దాసరి కృష్ణ కుమారి జ్ఞాపకర్థం ఆమె మనవరాలు దేవినేని గీతా స్వర్ణ, మనవడు దేవినేని హర్షవర్ధన్ లు పేదలకు అన్నం పెట్టె అన్న క్యాంటిన్ నిర్వహణకు రూ 50 వేల విరాళం అందజేశారు. ఈ సందర్భంగా శివప్రసాద్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా 175 అన్న క్యాంటీన్ లను ప్రభుత్వం పేదల కోసం ఏర్పాటు చేసింది అన్నారు. ఐదు రూపాయలకే ఉదయం బ్రేక్ ఫాస్ట్ మధ్యాహ్నం లంచ్ సాయంత్రం డిన్నర్ లను అందిస్తున్నాయని చెప్పారు. అన్న క్యాంటీన్ నిర్వహణకు ప్రభుత్వంతోపాటు దాతలు కూడా స్పందించి విరాళాలు ఇవ్వటం వలన మరింతమంది పేదల ఆకలి తీర్చేందుకు సాయపడుతుందని చెప్పారు. విరాళాలు అందజేస్తున్న దాతలను స్ఫూర్తిగా తీసుకొని మరి కొంతమంది ముందుకు రావాలని కోరారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు పాల్గొన్నారు.

## కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతిని దర్శించుకున్న వైసీపీ నేత అంబటి.



పొన్నూరు **(అక్టోబర్ 03 జనం రిపోర్టర్) :** శ్రీశ్రీశ్రీ హజరత్ ఖ్వాజా షా ఆరిఫుల్ల మహమ్మద్ మహమ్మదుల్ హుస్సేనీ సాహెబ్ ఆశీస్సులు పొన్నూరు నియోజకవర్గ వైఎస్ఆర్ పార్టీ సమన్వయకర్త అంబటి మురళి కృష్ణ కలిసి ఆశీస్సులు అందుకున్నారు. గురువారం పొన్నూరు షాదీఖానాలో కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతిని అంబటి కలుసుకున్నారు. ఈ సందర్భంగా కడప అమీన్ పీర్ దర్గా పీఠాధిపతి శ్రీశ్రీ శ్రీ హజరత్ ఖ్వాజా షా ఆరిఫుల్ల మహమ్మద్ మహమ్మదుల్ హుస్సేనీ సాహెబ్ ను భక్తి భావనతో, గౌరవించుకుని ఆయన ఆశీస్సులను పొందారు. ప్రపంచంలోని మానవులకు శ్రీ స్వాముల వారి ఆశీస్సులు కురిపించాలని, కులాలు, మతాలకతీతంగా ప్రతి ఒక్కరు స్నేహభావంతో కలిసిమెలిసి శాంతియుతంగా జీవనం కొనసాగించాలని తాను శ్రీ సాహెబ్ వారి ద్వారా ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు అంబటి మురళి కృష్ణ తెలియజేశారు. అకారణంగా ఇతరులపై కీడు తలపెట్టే బలహీనత ఉన్న వారి బుద్ధి, స్వభావాన్ని శ్రీ సాహెబ్ వారి కరుణ, ప్రేమతో మార్చాలని అంబటి మురళీకృష్ణ వేడుకున్నారు. అనంతరం శ్రీ సాహెబ్ వారికి దుస్సాలువ, పూలమాలలతో సన్మానించారు. ముస్లింల సాంప్రదాయ రీతిలో ఆయనకు అంబటి మురళీకృష్ణ చౌకంతో శిరస్సుపై పగిడి ధరింప చేశారు. ఈ కార్యక్రమంలో వైసిపి ముస్లిం మైనార్టీ నాయకులు షేక్ నాజర్, టెంట్ హౌస్ మునీర్,మొల్ల కరీం,షేక్ సుభాని, షేక్ జానీ ,భక్తులు, శ్రీ సాహెబ్ వారి శిష్యగణం తదితరులు పాల్గొన్నారు.

## కనిగిరి ప్రభుత్వ అభివృద్ధికి సహకరించాలని మంత్రిని కోరిన ఎమ్మెల్యే ఉగ్ర



కనిగిరి **(అక్టోబర్ 03 జనం రిపోర్టర్) :** కనిగిరి ప్రభుత్వ వైద్యశాల అభివృద్ధికి సహకరించాలని ఆంధ్రప్రదేశ్ ఆరోగ్యశాఖమంత్రి సత్యకుమార్ యాదవ్ ను కనిగిరి శ్యాసన సభ్యులు ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి గురువారం కోరారు. మంత్రి శాంబర్ లో కలిసిన ఎమ్మెల్యే కనిగిరి ప్రభుత్వాఆసుపత్రిలో మదర్ కేర్ యూనిట్ లెవల్ - 1 ప్రారంభోత్సవ కార్యక్రమానికి హాజరు కావాలని మంత్రిని ఎమ్మెల్యే ఉగ్ర నరసింహ రెడ్డి ఆహ్వానించారు

## సీఎం సహాయ నిధికి చంద్రబాబు నాయుడు చేతుల మీదుగా 51,56,640 రూపాయల చెక్కుఅందజేసిన ఎమ్మెల్యే సొంగ రోషన్ కుమార్



చింతలపూడి **(అక్టోబర్ 03 జనం రిపోర్టర్) :** ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గం నుండి రిలీఫ్ ఫండ్ కు 51,56,640 రూ.. చెక్కును ముఖ్యమంత్రి నారా చంద్రబాబు కి అందించిన చింతలపూడి శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ మరియు మాజీ మార్కెట్ యార్డ్ చైర్మన్ మాజీ కన్వీనర్ జగ్గవరపు. ముత్తారెడ్డి ,మాజీ ఎమ్మెల్యే గంటా మురళీ గుత్తా వరప్రసాద్ ( పెద్దబాబు )మండవ లక్ష్మణ రావు చింతలపూడి మండల పార్టీ అధ్యక్షులు మాటూరి వెంకటరామయ్య, లింగపాలెం మండల పార్టీ అధ్యక్షులు గరిమెళ్ల చలపతి, జంగారెడ్డిగూడెం మండల పార్టీ అధ్యక్షులు సాయిల సత్యనారాయణ, అట్లూరి శ్రీనివాసరావు, కనమతరెడ్డి, రాజారెడ్డి,పక్కాల. వెంకటేశ్వరరావు, కొత్తపూడి .శేషగిరిరావు తదితరముఖ్య నాయకులు

## వరి పైరుకు ఫార్ములేషన్ఫోర్ వాడినట్లయితే సూక్ష్మ పోషకాలు అంది పిలకలు ఎక్కువగా వస్తాయి - సునీత



కాకుమాను **(అక్టోబర్ 03 జనం రిపోర్టర్) :** మండల పరిధి వల్లూరు లింగంగుంట్ల పాలెం గ్రామాలలో పొలంపిలుస్తుంది కార్యక్రమం నిర్వహించినట్లు మండల వ్యవాయాధికారి కె.కిరణ్మయి బుధవారం తెలిపారు. ఈ కార్య్రమంలో డి ఆర్ సి ఏడిఏ సునీత వరి పొలాలను సందర్శించి రైతుల తో మాట్లాడటం జరిగింది. వరి పైరుకు ఫార్ములేషన్ ఫోర్ వాడినట్లయితే సూక్ష్మ పోషకాలు మొక్కలకు బాగా అంది పిలకలు ఎక్కువగా వస్తాయని తద్వారా అధిక దిగుబడులు సాధించవచ్చు అని రైతులకు తెలియ చేశారు. పొన్నూరు ఏడిఏ రామకోటేశ్వరి మాట్లాడుతూ ఈ క్రాప్ బుకింగ్ చేయించుకున్న రైతులందరూ తప్పనిసరిగా ఈ కేవైసీ చేయించుకోవాలని ఈ కేవైసీ చేయించుకుంటేనే ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని పథకాలకు అర్హులు అవుతారని తెలియజేశారు. ప్రకృతి వ్యవసాయం కి సంబంధించిన సిబ్బంది నీమాస్త్రం తయారీ విధానం గురించి రైతులకు చూపించటం జరిగింది. పచ్చ దోమ , సుడిదోమ నివారణ కొరకు ఈ నీమాస్త్రం పిచికారి చేసుకోవాలని రైతులకు తెలియజేశారు. మండల వ్యవసాయ అధికారి కె కిరణ్మయి మాట్లాడుతూ ప్రకృతి వ్యవసాయం ద్వారా ఎటువంటి పురుగుమందులు వాడకుండా సహజ సిద్ధంగా పండించిన వరి ధాన్యం వలన ఆరోగ్యవంతమైన ఆహారం లభిస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వల్లూరు ఎంపీటీసీ టి వెంకటరెడ్డి మరియు లింగంగుంట్ల పాలెం సర్పంచ్ షేక్ అబ్దుల్ , వెటర్నరీ అసిస్టెంట్ , వి ఎ ఎ త్రినాథ్ , ప్రకృతి వ్యవసాయం కి సంబంధించిన రజిని, ఐ సి ఆర్ పి ప్రసాద్ మరియు గ్రామ రైతులు శివకోటి రెడ్డి, అసిఫ్ అలీ తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్టియన్స్ వారికి సూచన వికారాబాద్ ఆధ్యాత్మిక ప్రాంతానికి వస్తే సహించేది లేదు..!!

### ఓటు బ్యాంకు రాజకీయాలతో మతపరంగా చిచ్చు పెడితే తరిమికొడతాం...!!

### హిందూ జనశక్తి రాష్ట్ర అధ్యక్షులు, శ్రీనివాస్ అనంతగిరి జిల్లా అధ్యక్షులు సారా జగన్..!!





వికారాబాద్ జిల్లా ప్రతినిధి నవాబుపేట్ **(అక్టోబర్ 03 జనం రిపోర్టర్) :** వికారాబాద్ జిల్లా నవాబ్ పేట్ తహసీల్దార్ కార్యాదలయం ముందు హిందూ జనశక్తి మరియు వట్టిమేనపల్లి గ్రామ మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డిఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ జనశక్తి ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున తహసీల్దార్ కార్యాలయం ముందు నిరసన తెలుపడం జరిగిందని చెప్పారు.ఇదే మాట నవాబుపేట మండలం తహసీల్దార్ జయరాంని అడిగితె కలెక్టర్ కార్యాలయం బొందల గడ్డ కోసం నుంచి అప్రూవల్ వచ్చింది వాస్తవమే కానీ అట్టి భూమిలో రైతులు ఉండడంతో ఇక్కడ భూమి లేదని కలెక్టర్ కి తిరిగి వ్రాతపూర్వకంగా రాసి ఇచ్చడం జరిగిందని తహసిల్దార్ చెప్పడం జరిగిందని అన్నారు.క్రిస్టియన్ వారికీ మా సూచన ఒకటే వికారాబాద్ జిల్లా ఆధ్యాత్మిక ప్రాంతం కాబట్టి ఇటువైపు కన్నెత్తి చూసిన సహించేది లేదని నవాబుపేట మండలంలో భూమి కావాలి అని మరోసారి అడిగినట్లు తెలిస్తే హిందూ జనశక్తి ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మిమ్మల్ని అడ్డుకునేందుకు ఉద్యమిస్తుందని హెచ్చరించారు.అధికారులు క్రైస్తవులనే కాదు హిందువుల మనోభావాలు పరిగణనలోకి తీసుకొని ఈ భూమికి సంబంధించి ఒకటికి రెండుసార్లు పరిశీలన చేయాలన్నారు.జిల్లా అనేది ఆధ్యాత్మిక ప్రాంతం అనేది ప్రతి ఒక్కరు గుర్తుంచుకోవాలని చెప్పారు.ఓటు బ్యాంకు రాజకీయాలతో ఇలా మతపరంగా చిచ్చులు పెట్టే వారికి భూములు కేటాయించుకుంటూ పోతే చూస్తూ ఊరుకునే ప్రసక్తే లేదని హెచ్చరించారు.అనంతరం తహసిల్దార్ జయరాం కి క్రైస్తవ మతస్తులకు మండలంలో ఎలాంటి భూమి కేటాయించవద్దని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.అదే విధంగా ఎంపీడీవో అనురాధకి నవాబుపేట మండలం యావపూర్ అనుమతి లేకుండా చర్చిని నియమిస్తున్నారని దానిపై చర్యలు తీసుకోవాలని హిందూ జనశక్తి సభ్యులు మెమోరండం ఇవ్వడం జరిగింది.గ్రామంలో ఈ కార్యక్రమంలో వట్టిమీనపల్లి మాజీ సర్పంచ్ ప్రభాకర్ రెడ్డి, ఇందు జనశక్తి రాష్ట్ర అధ్యక్షులు కె శ్రీనివాస్ యాదవ్, ఇందు జనశక్తి అనంతగిరి జిల్లా అధ్యక్షులు సారా జగన్,శేఖర్ రెడ్డి, చంద్రకాంత్,రామకృష్ణరెడ్డి,గాలయ్య,శ్రీహరిగౌడ్,మనయ్య,శివచందర్ రెడ్డి,జిల్లా, మండల హిందూ జనశక్తి సభ్యులు వట్టి మినపల్లి ప్రజలు గోపాల్ రెడ్డి, కావలి వెంకటయ్య, రాజ్ కుమార్, సుధాకర్ రెడ్డి, బుచ్చిరెడ్డి, వెంకట్ రెడ్డి, మాణిక్ రెడ్డి, మల్లారెడ్డి, మాజీ సర్పంచులు ఉపసర్పంచులు యువతి యువకులు తదితరులు పాల్గొన్నారు.

## మొగల్తూరు తహశీల్దార్ రాజ కిషోర్.



మొగల్తూరు, **(అక్టోబర్ 03 జనం రిపోర్టర్) :** మొగలూర్ తహశీల్దార్ గా కె.రాజ కిషోర్ గురువారం భాధ్యతలు స్వీకరించారు. ఎన్టీఆర్ జిల్లా నందిగామ డివిజన్లోని వీరుల్లపాడె మండల తహశీల్దార్గా విధులు నిర్వహిస్తూ మొగల్తూరు మండల తహశీల్దార్గా బదిలీపై వచ్చారు. ఈఏడాది ఆగష్టు 5న ఇక్కడ తహశీల్దార్గా బాధ్యతలు చేపట్టిన సిహెచ్ విద్యాపతి గత నెల 22న బదిలి కావడంతో ఆయన స్థానంలో రాజ కిషోర్ బదిలీపై వచ్చారు. ఈయనకు కార్యాలయ సిబ్బంది పుష్పగుచ్చాలు ఇచ్చి అభినందించారు.

## మల్టీ జోన్ -2 ఐ జి పి.సత్యనారాయణ, ఐపీఎస్ఆదేశాల మేరకు జిల్లాలో పోలీస్ అధికారుల బదిలీలు

### జిల్లా ఎస్పీ కే. నారాయణ రెడ్డి, ఐపీఎస్ .

వికారాబాద్ జిల్లా ప్రతినిధి తాండూర్ **(అక్టోబర్ 03 జనం రిపోర్టర్) :** తాండూర్ టౌన్ ఇన్స్పెక్టర్ సంతోష్, కరణ్ కోట్ సర్కిల్ ఇన్స్పెక్టర్ అశోక్ లు ఐ జి ఆఫీస్ కు అటాచ్ మరియు పెద్దేముల్ ఎస్సై గిరెన్న, యాలాల ఎస్సై శంకర్ లు ఎస్పీ ఆఫీస్ కు అటాచ్ చేస్తూ ఐ జి పి . సత్యనారాయణ, ఐపీఎస్ ఉత్తర్వులు ఇవ్వడం జరిగింది అని జిల్లా ఎస్పీ తెలియజేయండి జరిగింది.

## మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదు

### ఎస్సై కే మాధవరావు



హనుమతునిపాడు **(అక్టోబర్ 03 జనం రిపోర్టర్) :** మద్యం సేవించి వాహనాలు నడిపితే జైలు శిక్ష తప్పదని హనుమంతునిపాడు ఎస్సై కే. మాధవరావు వాహన దారులను హెచ్చరించారు. గురువారం కనిగిరి -హనుమంతుని పాడు రహదారిలో పలు వాహనాలను తనిఖీ చెయ్యడమే కాకుండా మద్యం పర్సెంటేజీ తెలిపే బ్రీతింగ్ పరీక్షలు పలువురు వాహనదారులకు చేశారు. అంతే కాకుండ హెలిమెంట్ లేకుండ ద్విచక్రవాహన దారులకు కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఎస్సై తోపాటు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు

## భారత్ వాంటెడ్‌కు పాక్ వెల్‌కమ్

-2016నుంచి పరారీలో జకీర్ నాయక్

-హఠాత్తుగా పాకిస్థాన్‌లో జకీర్ ప్రత్యక్షం

-హిందువులు, సాధువులు ఎద్దుమాంసం తింటారంటూ తీవ్ర వ్యాఖ్యలు

న్యూఢిల్లీ, అక్టోబరు 3: పలు కేంద్ర సంస్థల విచారణను ఎదుర్కొంటూ, అరెస్టును తప్పించుకోవడానికి 2016లో దేశం విడిచి మలేసియా పారిపోయిన వివాదాస్పద ఇస్లామ్ మత ప్రబోధకుడు జకీర్ నాయక్‌కు పాకిస్థాన్ స్వాగతం పలకడం తీవ్ర కలకలం రేపుతోంది.భారత్‌పై నోరు పారేసుకునే సిక్కు ఉగ్రవాదులకు ఆశ్రయం ఇస్తున్నట్టేగానే, ముస్లింలను రెచ్చగొట్టడానికి జకీర్ నాయక్‌ను కూడా పాకిస్థాన్ తన దేశంలోకి ఆహ్వానించిందని భారత ఉన్నత నిఘా వర్గాలు అనుమానిస్తున్నాయి. "పలు కేసుల్లో ఈడీ, ఎన్ఐఏ వెతుకుతున్న నేరగాడు పాకిస్థాన్‌కు అతిథి అయ్యా డు. నెల రోజుల ఆయన పర్యటన కోసం ప్రభుత్వ భద్రతను కల్పించారు. పరారీలో ఉన్న వ్యక్తిని పాక్ ప్రధాని స్వయంగా కలుస్తుండటం ఇంకా ఆశ్చర్యంగొలిపే విషయం. పాక్ గూఢచార్య సంస్థ ఐఎసఐ అనుమతితోనే ఆయన అక్కడ

## మేడిగడ్డ పూర్తయిందని సర్టిఫికెట్ ఇచ్చిందెవరు?

### అధికార్ల వివరాలు అడిగిన నీటిపారుదల శాఖ



హైదరాబాద్, అక్టోబరు 1 : కాళేశ్వరం ప్రాజెక్టులోని మేడిగడ్డ బ్యారేజీ, దానిచుట్టూ గైడ్ బండ్ వంటి నిర్మాణాలు జరుగుతుండగానే బ్యారేజీ పూర్తయినట్లు కంప్లీషన్ సర్టిఫికెట్ ఇచ్చిన అప్పటి మహాదేవ్‌పూర్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఈఈ)-1, రామగుండం ఇన్‌చార్జీ ఎస్‌ఈగా పనిచేసిన అధికారులపై చర్యలు తీసు కోవడానికి వీలుగా వారి వివరాలు ప్రభుత్వానికి అందించాలని నీటిపారుదలశాఖ కోరింది. ఈ మేరకు నీటిపారుదలశాఖ కార్యదర్శి రాహుల్ బొజ్జా మెమో జారీ చేశారు. బ్యారేజీ పూర్తికాకుండానే సర్టిఫికెట్‌లు ఇచ్చిన ఇంజనీర్లపై క్రమశిక్షణ చర్యలకు ఉపక్రమించాలని జస్టిస్ పినాకి చంద్రఘోష్ కమిషన్ పలు దఫాలుగా ప్రభుత్వానికి ఆదేశాలు జారీ చేశారు. గత జూన్ 3వ తేదీన ప్రభుత్వానికి నీటిపారుదలశాఖ ఈఎన్‌సీ(జనరల్) జి.అనిల్‌కుమార్ లేఖ రాస్తూ... నిర్మాణ సంస్థ ఎల్ అండ్ టీకి కంప్లీషన్ సర్టిఫికెట్ జారీ చేసిన మహాదేవ్‌పూర్‌లోని కాళేశ్వరం ప్రాజెక్టు డివిజన్-1 ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్(ఈఈ)తో పాటు ఆ సర్టిఫికెట్‌పై కౌంటర్ సంతకం చేసిన రామగుండం ఎస్‌ఈపై చర్యలు తీసుకోవాలని ప్రభుత్వానికి విజప్తి చేశారు. ఈ నేపథ్యంలో ఈ నెల 19న జారీ చేసిన మెమోలో కంప్లీషన్ సర్టిఫికెట్‌ను రద్దు చేయడమే కాకుండా ఈఈతో పాటు ఎస్‌ఈపై క్రమశిక్షణ చర్యలు తీసుకోవడానికి వీలుగా వివరాలు అడిగారు.

## తరతరాల మహిళా సామూహిక శక్తి బతుకమ్మ : కేసీఆర్



హైదరాబాద్ : తెలంగాణ అస్తిత్వానికీ, సాంస్కృతిక జీవనానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్‌ఎస్ అధినేత కేసీఆర్ రాష్ట్ర ప్రజలకు శు భాకాంక్షలు తెలిపారు. ప్రకృతిని, పూలను దేవతగా కొలిచే బతుకమ్మ పండుగ ప్రపంచ సంస్కృతీ సాంప్రదాయాల్లోనే ప్రత్యేకతను చాటుకుందన్నారు. తరతరాలుగా మహిళా సామూహిక శక్తికి, ఐక్యతకు దర్పణమైన బతుకమ్మ పండుగ, తెలంగాణ రాష్ట్ర సాధనకోసం సాగిన సాంస్కృతిక ఉద్యమంలో అన్ని వర్గాల ప్రజల అస్తిత్వ ఆకాంక్షలకు వేదికగా నిలిచిందని కేసీఆర్ తెలిపారు. ఎంగిలి పూలతో ప్రారంభమై సద్దులతో ముగిసే తొమ్మిది రోజుల బతుకమ్మ సందర్భంగా పల్లెలు పట్టణాలు అనే బేధం లేకుండా మహిళలతో పిల్లాపాపలతో ప్రత్యేక సందడి నెలకొంటుందని కేసీఆర్ గుర్తు చేశారు. బతుకమ్మ పండుగ విశిష్టతను ప్రాశస్త్యాన్ని గుర్తించిన నాటి బీఆర్‌ఎస్ ప్రభుత్వం బతుకమ్మను రాష్ట్ర పండుగగా ప్రకటించిందని గుర్తు చేశారు. మహిళల ప్రత్యేక పండుగగా గుర్తించి బతుకమ్మ సందర్భంగా ప్రత్యేక కానుకలను అందజేసిన విషయాన్ని కేసీఆర్ గుర్తుచేసుకున్నారు. తొమ్మిది రోజులపాటు బతుకమ్మ పండుగను ఆటాపాటలతో ఆనందోత్సాహాల నడుమ జరుపుకోవాలని, తెలంగాణ ఆడబిడ్డలను కేసీఆర్ కోరారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో ప్రకృతి మాత బతుకమ్మ వెలుగులు నింపాలని ప్రార్థించారు కేసీఆర్.

## వరద ప్రభావిత రాష్ట్రాలకు నిధుల విడుదల..
## తెలంగాణకు రూ. 416 కోట్లు మాత్రమే



హైదరాబాద్ : వరద ప్రభావిత రాష్ట్రాలకు కేంద్రం నిధులు విడుదల చేసింది. ఇటీవల కురిసిన భారీ వర్షాలకు, వరదలకు తీవ్రంగా నష్టపోయిన 14 రాష్ట్రాలకు రూ. 5,858.60 కోట్ల నిధులను కేంద్ర ప్రభుత్వం విడుదల చేసింది. ఇందులో తెలంగాణకు రూ. 416.80 కోట్లు విడుదల చేయగా, ఆంధ్రప్రదేశ్‌కు రూ. 1036 కోట్ల నిధులను కేంద్రం విడుదల చేసింది. రాష్ట్ర విపత్తు నిధికి ఎన్డీఆర్‌ఎఫ్ నుంచి కేంద్రవాటా నిధులు విడుదలయ్యాయి. అత్యధికంగా మహారాష్ట్రకు రూ. 1432 కోట్లు ఇచ్చింది కేంద్రం. 14 రాష్ట్రాల్లో అత్యధికంగా మహారాష్ట్రకే నిధులు ఎందుకు విడుదల చేయాల్సి వచ్చిందంటే.. త్వరలోనే ఆ రాష్ట్రంలో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ఈ క్రమంలోనే మహారాష్ట్రకు భారీగా నిధులు విడుదల చేసినట్లు రాజకీయ విశ్లేషకులు పేర్కొంటున్నారు. ఇక ఎన్నికలు జరిగే రాష్ట్రాల్లో కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ ప్రభుత్వం.. ఇలా నిధుల వరద పారించి, గెలిచే ప్రయత్నం చేయడం ఆ పార్టీకి అలవాటై పోయింది.తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలను వరద ముంచెత్తిన సంగతి తెలిసిందే. ఉమ్మడి ఖమ్మం జిల్లాను వరదలు, వర్షాలు అతలాకుతలం చేశాయి. ఇప్పటికీ వారు కోలుకోలేని పరిస్థితి. రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకోలేదు. పోని కేంద్రమైనా ఆదుకుంటుంది అనుకుంటే.. అరకొర నిధులు విడుదల చేసి చేతులు దులుపుకుంది. తెలంగాణ నుంచి 8 మంది బీజేపీలు ఉండి ఇంత తక్కువగా నిధులు విడుదల చేయిస్తారా..? అని వరద బాధితులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## వరద సహాయం నిధులు విడుదల చేసిన కేంద్రం



భారతదేశ వ్యాప్తంగా వరద ప్రభావిత ప్రాంతాలకు కేంద్ర ప్రభుత్వం రూ.5,858.60 కోట్ల నిధులను రిలీజ్ చేసింది. కేంద్ర ప్రభుత్వ వాటాలో భాగంగా స్టేట్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్, నేషనల్ డిజాస్టర్ రెస్పాన్స్ ఫండ్ నుంచి 14 రాష్ట్రాలకు ఈ మేరకు కేంద్ర హోంశాఖ నిధులు విడుదల చేసింది. మహారాష్ట్ర, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, అస్సాం, మిజోరాం, కేరళ, త్రిపుర, నాగాలాండ్, గుజరాత్, మణిపూర్ రాష్ట్రాల్లోని వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించిన సెంట్రల్ టీమ్స్.. వరద నష్టాన్ని అంచనా వేస్తూ ఇచ్చిన నివేదిక మేరకు తక్షణ సాయం కింద ఈ నిధులను కేటాయించింది. ఇక, అత్యధికంగా మహారాష్ట్రకు 1,492 కోట్ల రూపాయల వరద సాయం కేంద్ర ప్రభుత్వం ప్రకటించింది. ఇక, ఆంధ్రప్రదేశ్‌కు రూ.1,036 కోట్లు, తెలంగాణకు రూ.416. కోట్లు మంజూరు చేస్తున్నట్లు ప్రకటించింది. అయితే కేంద్ర బృందాల నుంచి పూర్తిస్థాయి నివేదిక వచ్చిన తర్వాత మరిన్ని నిధులు మంజూరు చేయబోతున్నట్లు కేంద్ర హోంశాఖ తెలిపింది. నైరుతి రుతుపవనాల ప్రభావంతో భారీ వర్షాలు, వరదలు, కొండచరియలు విరిగిపడటం వల్ల 14 రాష్ట్రాలు వరద ప్రభావానికి గురయ్యారు. కేంద్ర బృందాలు పర్యటించి ఇచ్చిన ప్రాథమిక నివేదిక ఆధారంగా అడ్వాన్స్‌గా నిదులు విడుదల చేస్తున్నట్టు హోం శాఖ తాజా ప్రకటనలో పేర్కొంది.

## సెలవులొచ్చె.. ఊరి బాట పట్టె

### సికింద్రాబాద్ జూబ్లీ బస్‌స్టేషన్‌లో..



కంటోన్మెంట్, న్యూస్‌టుడే: దసరా పండుగను పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం 2 నుంచి 14వ తేదీ వరకు విద్యాసంస్థలకు సెలవులను ప్రకటించింది. దీంతో నగరవాసులు తమ పిల్లాపాపలతో స్వగ్రామాలకు పయణమవుతున్నారు. ప్రయాణికులు ఇబ్బందులను పడకుండా ఆర్టీసీ తగు ఏర్పాట్లను చేసింది. సాధారణ రోజుల్లో జేబీయస్ నుంచి వివిధ ప్రాంతాలకు ఆర్టీసీ ప్రతిరోజు 1240 బస్సులను నడుపుతుంది. పండుగ వేళల్లో 2170 బస్సులను నడపాలని నిర్ణయించింది. వివిధ జిల్లాలనుంచి బస్సులను ఇప్పటికే సమకూర్చుకోవడంతోపాటు అవసరమైతే 581 సిటీ సర్వీసులను సైతం ఉపయోగించుకునేందుకు సన్నద్ధమైంది. ఒకటి నుంచి 13వ తేదీ వరకు: దసరా పండుగ సందర్భంగా ఆర్టీసీ ఉత్తర తెలంగాణ జిల్లాల్లోని వివిధ ప్రాంతాలకు ఈనెల ఒకటి నుంచి 13వ వరకు అదనపు బస్సులను నడుపనుంది. ప్రయాణికుల రద్దీకి అనుగుణంగా వాటిని వినియోగించనున్నారు. ఈ పనులను కరీంనగర్ రీజనల్ మేనేజర్ నేతృత్వంలోని ఇద్దరు డిప్యూటీ రీజనల్ మేనేజర్లు, ఆరుగురు డిపో మేనేజర్లు జేబీయస్‌లో నిత్యం అందుబాటులో ఉంటు పర్యవేక్షిస్తుంటారు. మరిన్ని వివరాల కోసం ప్రయాణికులు జేబీయస్‌లో అందుబాటులో ఉండే 9959226246 నంబరును సంప్రదించగలరని ఆర్టీసీ పికెట్ డిపో మేనేజర్ సుధాకర్ వెల్లడించారు.

# ఎంఎస్ఎంఈ పాలసీలో బీసీలకు సబ్సిడీలు

### -మార్పుచేర్పులకు మంత్రి పొన్నం మేథోమధన సదస్సు

### -ఇతర వర్గాలకు ఇచ్చినట్లే బీసీలకూ ప్రయోజనాలు కల్పించాలని సూచనలు



హైదరాబాద్: రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకొచ్చిన ఎంఎస్ఎంఈ- 2024 పాల సీలో ఇతర వర్గాలకు ఇ చ్చిన మాదిరిగా బీసీల కూ ప్రయోజనాలు కల్పించాలని సీఎం రేవంత్‌రెడ్డికి బీసీ సంక్షేమ శాఖ విజ్ఞప్తి చేసింది. ఈ క్రమంలో మంగళవారం సెక్రటేరియట్ కాన్ఫ రెన్స్ హాల్‌లో ప్రభుత్వ సలహాదారు కె.కేశవరా వుతో కలిసి బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ మేధావులు, రిటైర్డ్ ఐఎఎస్‌లు, బీసీ ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ చైర్మన్లు, పారిశ్రామిక వేత్తలతో మేథోమధన సదస్సు నిర్వహించారు. సమావేశంలో ఎంఎస్ఎంఈ రిటైర్డు జాతీయ డైరెక్టర్ ఆఫ్ జనరల్ చుక్కా కొండయ్యతో పా టు రిటైర్డు ఐఎఎస్‌లు, మేధావులు, పారిశ్రామి కవేత్తలతో కలిపి కమిటీ వేయాలని నిర్ణయించారు. ఎంఎస్ఎంఈలో బీసీలకు సంబంధించిన అంశాలను చేర్చేందుకు వారి సలహా సూచనలు తీసుకొని అందులో చేర్చాల్సిన అంశాలపై కమిటీ నిర్ణయం తీసుకోనుంది. కేశవ రావు మాట్లాడుతూ బీసీలకు సబ్సిడీలు కల్పిస్తే వారితో పారిశ్రామికాభివృద్ధి సాధించవచ్చని సూచించారు. పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, ఎంఎస్ఎంఈ పాలసీలో బీసీలకు సబ్సిడీలు ఇతర అంశాలు చేరిస్తే లక్షలాది కుటుంబాలకు ఉపాధి అవకాశాలు దొరకడంతో పాటు స్వత హాగా కులవృత్తులు ఆధునిక సాంకేతికతతో ఆర్థికవృద్ధి సాధించేందుకు ఉపయోగ పడు తుందన్నారు. రాష్ట్రంలో ప్రతి బీసీ కుటుంబం ఒక సూక్ష్మ చిన్న మధ్యతరహా పరిశ్రమ అని బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం అన్నారు. ఎంపీ అనిల్‌కుమార్ యాద వ్, ఎమ్మెల్యేలు ప్రకాశ్‌గౌడ్, వీర్లపల్లి శంకర్, కమిషనర్ బాల మాయాదేవి, రిటైర్డు ఐఎఎస్ లు చిరంజీవులు, చోలేటి ప్రభాకర్, దినకర్ బాబు తదితరులు పాల్గొన్నారు.

### విద్యావ్యవస్థలో సమూల మార్పులు

సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో విద్యారంగ వ్యవస్థలో సమూల మార్పులు చేస్తున్నామని, బీసీ ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ గురుకులాలను ప్రతి ఐఎఎస్, ఐపీఎస్, ఎమ్మెల్యేలు సందర్శించాలని బీసీ సంక్షేమశాఖ మంత్రి పొన్నం ప్రభా కర్ కోరారు. మంగళవారం సచివాలయంలో అధికారులతో మంత్రి సమీక్ష సమావేశం నిర్వ హించి బీసీ సంక్షేమ శాఖలో ఉన్నా సమస్యలపై చర్చించారు. బీసీ సంక్షేమ శాఖలో ఉన్న సమ స్యలపై చర్చించారు. అధికారులు నిర్మాణాత్మక సలహాలు, సూచనలు ఇవ్వాలని కోరారు. నవంబర్ 1 నుంచి రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గురు కులాలు సందర్శిస్తానని తెలిపారు. సమావేశంలో బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ బుర్రా వెంకటేశం, కమిషనర్ బాల మాయా దేవి తదితరులు పాల్గొన్నారు.

# ఆయిల్ పామ్‌కు పైసలే పైసలు!

### -కేంద్రం దిగుమతి సుంకం పెంచడంతో రూ.2,651 చొప్పున పెరిగిన గెల ధర
### -రూ.17,043కు చేరుకున్న ధర
### -ఈ నెలలోనే రైతులకు అదనంగా రూ.12 కోట్ల మేర లబ్ధి
### -ఆయిల్‌పామ్ సాగు విస్తరణకు
### -14 కంపెనీలకు అనుమతులు: తుమ్మల



హైదరాబాద్, అశ్వారావుపేట, అక్టోబరు 1 : కేంద్ర ప్రభుత్వం ఇటీవల ముడి పామాయిల్‌పై దిగుమతి సుంకాన్ని 5.5 శాతం నుంచి 27.5 శాతానికి పెంచుతూ ఉత్తర్వులు జారీ చేయడంతో రూ. 14,392గా ఉన్న ముడి గెల ధర అమాంతం రూ. 2,651 పెరిగి రూ. 17,043కు చేరుకున్నదని వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పేర్కొన్నారు. ఇది ఆయిల్‌పామ్ రైతులకు దసరా కానుకగా ఆయన అభివర్ణించారు. పెరిగిన ధరలు ఈ నెల నుంచే అమల్లోకి వస్తాయని చెప్పారు. ధరల పెరుగుదలతో రైతులకు ఈనెలలో అదనంగా రూ. 12 కోట్లు లబ్ధి చేకూరుతుందన్నారు. ముడిపామాయిల్‌పై దిగుమతి సుం కాన్ని తిరిగి విధించి దేశీయ ఆయిల్‌పామ్ రైతులను ఆదుకొనేవిధంగా చర్యలను తీసుకోవాలంటూ కేంద్ర వ్యవసాయ మంత్రి శివరాజ్‌సింగ్ చౌహాన్‌ను తుమ్మల ఇటీవల కోరారు. తుమ్మల చొరవతో సెప్టెంబరు 13న కేంద్ర ప్రభుత్వం ముడిపామ్ ఆయిల్ దిగుమతిపై సుంకాన్ని 5.5 శాతం నుంచి 27.5 శాతానికి పెంచుతూ ఉత్తర్వులు జారీచేసింది. ఫలితంగా రైతులకు మేలు జరిగిందని తుమ్మల అన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో 44,444 ఎకరాల పామ్ ఆయిల్ తోటల నుంచి ఏడాదికి 2.80 లక్షల టన్నుల ఆయిల్ పామ్ గెలల దిగుబడి వస్తోందని, ఈధరల పెరుగుదలతో 9,366 మంది ఆయిల్ పామ్ రైతులకు లబ్ధి చేకూరుతుందన్నారు. పామ్ ఆయిల్ దిగుమతిపై కేంద్ర ప్రభుత్వానికి సంవత్సరానికి రూ.80 వేల కోట్ల మేర విదేశీమారక ద్రవ్యం ఖర్చవుతుందని, దిగుమతి సుంకాలు విధించడంవల్ల దేశంలోని పామ్ ఆయిల్ రైతులు, ముఖ్యంగా తెలంగాణ పామ్ ఆయిల్ రైతులు ప్రయోజనం పొందుతారని తుమ్మల నాగేశ్వరరావు తెలిపారు. గెలల ధర పెరుగుదలతో కొత్తగా రైతులు పామ్ ఆయిల్ వైపు మొగ్గు చూపే అవకాశం ఏర్పడుతుందని పేర్కొన్నారు. తెలంగాణ ప్రభుత్వం 31 జిల్లాల్లో ఆయిల్ పామ్ సాగు విస్తరణ చేపట్టేందుకు 14 కంపెనీలకు అనుమతులిచ్చిందని, ఇప్పటివరకు రాష్ట్రంలో సుమారు 2.23 లక్షల ఎకరాలను ఆయిల్ పామ్ సాగు కిందకు తీసుక వచ్చినట్లు తుమ్మల తెలిపారు. ఆయిల్‌పామ్ సాగు చేయాలనుకునే రైతుల కోసం మొక్కలు సిద్ధంగా ఉంచుకోవాలని అధికారులకు సూచించారు. ఆయిల్‌ఫెడ్ ఆధ్వర్యంలో ప్రతి జిల్లాలో 20 మంది సిబ్బందిని నియమించి, వారు ఆయా జిల్లాల్లో రైతుల వద్దకు వెళ్లి ఒక్కో మొక్క సంరక్షణకు రూ. 4,200 చొప్పున చెల్లిస్తూ పర్యవేక్షణ చేయిస్తున్నట్లు తుమ్మల తెలిపారు. ఆయిల్‌ఫామ్ రైతుల సంక్షేమం, ప్రయోజనాల కోసం రాష్ట్ర ప్రభుత్వం ఎప్పుడూ కృషి చేస్తుందని పేర్కొన్నారు. పామాయిల్‌ను విదేశాల నుంచి దిగుమతి చేసుకునే పరిస్థితి నుంచి దేశంలోనే ఉత్పత్తిచేస్తే స్థాయికి చేరాలనే లక్ష్యంతో పనిచేస్తున్నట్లు తెలిపారు. పామాయిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధిస్తే దిగుమతులపై ఆధార పడాల్సిన అవసరం ఉండదన్నారు. రాష్ట్ర ప్రభుత్వంతోపాటు కేంద్ర ప్రభుత్వం కూడా సహకరిస్తే పామాయిల్ ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించవచ్చునన్నారు. ఆయిల్‌ఫెడ్‌కు 2,58,370 ఎకరాల్లో ఆయిల్‌పామ్ సాగు బా?ధ్యతను అప్పగించినట్లు మంత్రి చెప్పారు. కాగా రాష్ట్రవ్యాప్తంగా ప్రస్తు తం రెండు లక్షల ఎకరాల్లో పామాయిల్ దిగుబడులు వస్తున్నాయి. వీటిలో ఉమ్మడి ఖమ్మం జిల్లాలోనే 90శాతానికి పైగా దిగుబడులు వస్తున్నాయి.

### త్వరలో రూ.2 లక్షల పైనున్న రైతులకు మాఫీ షెడ్యూల్ ప్రకటిస్తాం

రుణమాఫీ ప్రక్రియ ఇంకా పూర్తికాలేదని, కొనసాగుతోందని మంత్రి తుమ్మల అన్నారు. గతఐదేళ్లలో పంట రుణాలు తీసుకున్న రైతులు రాష్ట్రంలో 42 లక్షల మంది ఉన్నారని, వారికి రూ. 31 వేల కోట్ల బకాయిలు ఉన్నాయని, ప్రతి కుటుంబానికి రూ.2లక్షల చొప్పున బకాయిలు తీర్చటమే తమ ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఇప్పటివరకు 22 లక్షల మంది రైతులకు రూ. 18 వేల కోట్లు మాఫీ చేశామని, మిగిలిన 20 లక్షల మందికి రూ. 13 వేల కోట్లు మాఫీచేసిన తర్వాతే రుణమాఫీ ప్రక్రియ ముగుస్తుందన్నారు. సచివాలయంలో మంగళవారం తుమ్మల మాట్లాడారు. రూ. 2 లక్షలకు మించి బకాయిలున్న రైతులకు రుణమాఫీ చేసేందుకు మంత్రివర్గ సమావేశంలో నిర్ణయం తీసుకొని షెడ్యూలు ప్రకటిస్తామని చెప్పారు. రుణమాఫీ ప్రక్రియ మధ్యలో ఉండగానే బీజేపీ నేతలు నిరసన దీక్షలు చేస్తుండటం సిగ్గుచేటని తుమ్మల ధ్వజమెత్తారు.

# పథకాల అమలుకు ప్రత్యేక అధికారులు!

### -ఉమ్మడి జిల్లాల వారీగా 10 మంది సీనియర్ ఐఏఎస్‌ల నియామకం
### -వెంటనే జిల్లాలను సందర్శించాలి
### -జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలి: సీఎస్




హైదరాబాద్, : ప్రజా సంక్షేమం కోసం ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న పథకాలు, కార్యక్రమాలపై రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోంది. క్షేత్ర స్థాయిలో పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలను పకడ్బందీగా అమలు చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటోంది. ఇందులో భాగంగా గతంలో జిల్లాల్లో పని చేసిన సీనియర్ ఐఏఎస్ అధికారుల ద్వారా పర్యవేక్షణ, సమన్వయాన్ని పెంపొందించాలని నిర్ణయం తీసుకుంది. అందుకే ప్రభుత్వం ఉమ్మడి జిల్లాల వారీగా ప్రత్యేక అధికారులను నియమించింది. పథకాల అమలుపై వీరు కలెక్టర్లతో సమన్వయం చేసుకుంటూ ప్రభుత్వానికి ఎప్పటికప్పుడు సమాచారాన్ని అందిస్తారు. అటు కలెక్టర్లకు, ఇటు ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటారు. ఈ మేరకు 10 ఉమ్మడి జిల్లాలకు 10 మంది సీనియర్ ఐఏఎసలను ప్రత్యేక అధికారులుగా నియమించింది. దీనికి సంబంధించి సీఎస్ శాంతికుమారి ఉత్తర్వులు జారీ చేశారు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాకు రవాణా శాఖ కమిషనర్ ఇళంబర్తిబీ కరీంనగర్‌కు ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ డైరెక్టర్ ఆర్వీ కర్ణన్‌బీ నల్లగొండకు పంచాయతీరాజ్-గ్రామీణాభివృద్ధి శాఖ కమిషనర్ అనితా రామచంద్రన్‌బీ నిజామాబాద్‌కు గిరిజన సంక్షేమ శాఖ కార్యదర్శి ఎ.శరత్‌బీ రంగారెడ్డికి సెర్ప్ సీఈవో డి.దివ్యబీ మహబూబ్‌నగర్‌కు రాష్ట్ర కాలుష్య నియంత్రణ మండలి సభ్య కార్యదర్శి రవిబీ వరంగల్‌కు రోడ్లు-భవనాల శాఖ ప్రత్యేక కార్యదర్శి హరిచందన దాసరిబీ ఖమ్మం జిల్లాకు ఖనిజాలు, భూగర్భ గనుల శాఖ కార్యదర్శి కె.సురేంద్ర మోహన్‌బీ హైదరాబాద్‌కు జీహెచ్‌ఎంసీ కమిషనర్ ఆమ్రపాలి కాటలను నియమించింది. ఈ మేరకు ప్రత్యేక అధికారులు వెంటనే సంబంధిత జిల్లాలను సందర్శించి, కలెక్టర్లతో సమన్వయం చేసుకోవాలని ప్రభుత్వం ఆదేశించింది. ముఖ్యంగా ప్రభుత్వ పథకాలు, కార్యక్రమాలను పకడ్బందీగా, ప్రభావశీలంగా అమలు చేసేలా చూడాలని తెలిపింది.

# తిరుపతన్నకు బెయిల్ నిరాకరణ

### పైఅధికార్లు చెప్పిన పనులు చేశాననడం సరికాదు

### చేయాల్సిన విధులు ఏమిటి? చేస్తున్న పనులేంటి?:హైకోర్టు




హైదరాబాద్, అక్టోబరు 1: గత బీఆర్‌ఎస్ ప్రభుత్వ హయాంలో జరిగిన ఫోన్‌ట్యాపింగ్ వ్యవహారంలో నాలుగో నిందితుడి (ఏ4)గా ఉన్న ఏఎస్పీ మేకల తిరుపతన్నకు హైకోర్టులో నిరాశ ఎదురయింది. ఆయన దాఖలు చేసిన బెయిల్ పిటిషన్‌ను జస్టిస్ జువ్వాడి శ్రీదేవి ధర్మాసనం మంగళవారం కొట్టివేసింది. ప్రస్తుత కేసులో ఛార్జిషీట్ దాఖలు చేసిన తర్వాత ఫోరెన్సిక్ సైన్స్ ల్యాబ్ (ఎఫ్ఎసఎల్) రిపోర్ట్ వచ్చిందని, అందులో పిటిషనర్ సహా ఇతర నిందితుల మొబైల్, ల్యాప్‌ట్యాపల సమాచారం ఉందని ధర్మాసనం తెలిపింది. ఆ డేటాను విశ్లేషించాల్సి ఉంటుందని పేర్కొంది. ఈ కేసులో ప్రధాన నిందితుడు, అప్పటి ఎస్ఐబీ చీఫ్ ప్రభాకర్‌రావు, ఆరో నిందితుడు ఇంకా దొరకలేదని, వారంతా ఉన్నత పదవుల్లో ఉన్న పోలీసు అధికారులని ?గుర్తు చేసింది. ఫోన్ ట్యాపింగ్‌కు గురయిన వారి వివరాలతో పోలీసులు సమర్పించిన పత్రాలను ప్రాథమికంగా పరిశీలిస్తే నిందితులు ఉల్లంఘనలకు పాల్పడినట్లు తెలుస్తోందని వ్యాఖ్యానించింది. పిటిషనర్ సహా నిందితులంతా ఎస్ఐబీలో పనిచేశారు. నిషేధిత తీవ్రవాద సంస్థల సమాచార సేకరణకు ఏర్పాటు చేసిన ఎస్ఐబీని అప్పటి అ?ధికార పార్టీ.. ప్రతిపక్ష నేతలు, ముఖ్యవ్యక్తులు, హైకోర్టు జడ్జిల వ్యక్తిగత సమాచారం సేకరణకు ఉపయోగించినట్టు ప్రాసిక్యూషన్ ఆరోపించింది. ఏఎస్పీ తిరుపతన్న తన 20 మంది బృందంతో కలిసి ప్రముఖుల వ్యక్తిగత సమాచారం సేకరించినట్టు తెలిపింది. ఎస్ఐబీ చీఫ్ చెప్పినట్లు చేశానని తిరుపతన్న అంటున్నప్పటికీ.. తాను చేస్తున్న పనిద్వారా తలెత్తబోయే పరిణామాలు ఏంటో తెలుసుకోవాల్సిన బాధ్యత ఆయనపై ఉందని ధర్మాసనం పేర్కొంది. తన అధికారిక విధి ఏంటి? తాను చేస్తున్నదేంటి? అనే విచక్షణజానం లేకుండా ప్రధాన నిందితుడు చెప్పినట్లు చేశానని తప్పించుకోవడం కుదరదని వ్యాఖ్యానించింది. అందువల్ల ప్రస్తుత పరిస్థితుల్లో బెయిల్ మంజూరు చేయలేమని పేర్కొంటూ పిటిషన్ కొట్టేసింది.

EDITOR, PRINTER, PUBLISHER AND OWNED BY SIRASALA SURESH KUMAR, # /639-1-7-15, NANDYAL ROAD, CPI COLONY, 4TH ROAD, TADIPATRI-515 411, Ananthapuramu Dist., (A.P.), PUBLISHED AT # 1/639-1-7-15,NANDYAL ROAD,CPI COLONY, 4TH ROAD,TADIPATRI-515 411,Ananthapuramu Dist.,(A.P).
Cell:9398156948,REG.RNI:APTEL/2023/86845, E-Mail:janamnews19@gmail.com